జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 325 విశాఖపట్నం ఆదివారం 23 జులై 2023 8 పేజీలు వెల : 5.00

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.



# మా రూటే సెపరేటు..

## రెండు ప్రధాన కూటములకు దూరం.. తటస్థ పార్టీల ముందున్న సవాళ్లేంటి?

గత కొద్ది రోజులుగా దేశంలో రాజకీయాలు రెండు ధృవాలుగా మారిపోయాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ను వ్యతిరేకించే పార్టీలన్నీ కొత్తగా "ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ " పేరుతో ఒక్క చోటకు చేరాయి. ఈ కూటమికి పోటీగా బీజేపీ కూడా మూలనపడేసిన 'నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్' బూజు దులిపి బలప్రదర్శన చేసింది. ఐఎన్డీఐఏ కూటమిలో కాంగ్రెస్ సహా 26 పార్టీలు కనిపించగా, ఎన్డీయేలో బీజేపీ సహా 38 పార్టీలు చేతులుకలిపాయి. దేశంలో ఉన్న రాజకీయ పార్టీలన్నీ అయితే అటు, లేదంటే ఇటు అన్న చందంగా జట్టుకట్టాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికల సరళి కూడా దాదాపు అలాగే ఉండేలా కనిపిస్తోంది. బీజేపీకి అనుకూలంగా ఉంటే అటు ఓటు పడుతుంది.. లేదంటే ఐఎన్డీఐఏ కూటమికి ఓటు పడుతుంది అన్నట్టుగా పరిస్థితి మారింది. బైపోలార్ పాలిటిక్స్ మాదిరిగా మారిన ఈ పరిస్థితుల్లోనూ ఏ కూటమిలోనూ లేకుండా సొంతంగా తమ ఉనికి చాటుకుంటున్న తటస్థ రాజకీయ పార్టీలు కొన్ని ఉన్నాయి. అవేమీ చిన్నా, చితకా పార్టీలు కూడా కాదు. కొన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉండడమే కాదు, పార్లమెంటులో మొత్తం 91 మంది ఎంపీల సంఖ్యాబలంతో ఏ కూటమిలోనూ లేని 11 రాజకీయ పార్టీలున్నాయి. అంటే దేశంలో ఇండియా, ఎన్డీయే మాత్రమే కాదు, వీటితో సంబంధం లేని తృతీయ శక్తి కూడా ఉందని స్పష్టమవుతోంది. మరి ఆ థర్డ్ ఫోర్స్.. కూటమిగా జట్టు కడతాయా లేక సొంత బలంతో ఎక్కడికక్కడ తమ అస్తిత్వాన్ని, బలాన్ని చాటుకుంటాయా అన్నది ఆసక్తికరంగా మారింది.

**పార్టీలు తటస్థం - సవాళ్లు అనేకం**

రెండు ప్రధాన జాతీయ పార్టీల నేతృత్వంలో ఏర్పడ్డ రెండు ప్రధాన కూటములు దేశంలో పరస్పర రాజకీయ యుద్ధ వాతావరణానికి తెరలేపాయి. దేశ ప్రజలకు ఎలాంటి గందరగోళం లేకుండా రెండింటిలో ఏదో ఒకదాన్ని ఎంచుకునే అవకాశాన్ని ముందు పెట్టాయి. మోదీ పాలన నచ్చితే ఎన్డీయే కూటమికి, లేదంటే ఐఎన్డీఐఏ కూటమికి ఓటేసే పరిస్థితిని కల్పించాయి. ఇలాంటప్పుడు ఈ రెండూ కాదు, మూడో ప్రత్యామ్నాయం కూడా ఉందని చెప్పాలంటే ఆ పార్టీలు జాతీయ స్థాయిలో బలమైన కూటమిగానైనా జట్టు కట్టి ఉండాలి. ఎన్డీఏ, ఐఎన్డీఐఏలకు ధీటుగా తమ బలాన్ని ప్రదర్శించాలి.

(మిగతా 2లో..)

# గోదావరి ప్రాజెక్టులకు జలకళ..

## శ్రీరాంసాగర్‌కు పోటెత్తిన వరద



హైదరాబాద్: గత నాలుగు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతోపాటు ఎగువన భారీ వానలతో గోదావరి నదిపై ఉన్న ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలతో ఒక్కొక్క ప్రాజెక్టులోకి వరద వచ్చిచేరుతున్నది. నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద పోటెత్తింది. ఎగువ నుంచి 1,49,995 క్యూసెక్కుల ప్రవాహం వస్తున్నది. దీంతో ప్రాజెక్టులో నీటిమట్టం క్రమంగా పూర్తిస్థాయికి చేరుకుంటున్నది. శ్రీరాంసాగర్ గరిష్ఠ నీటిమట్టం 1091 అడుగులుకాగా, ప్రస్తుతం 1079.10 అడుగుల వద్ద ఉన్నది. నీటి నిల్వ సామర్థ్యం 90 టీఎంసీలు, ఇప్పుడు 49.968 టీఎంసీలు. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ ప్రాజెక్టులోకి వరద ప్రవాహం పెరుగుతున్నది. ఎగువ నుంచి ప్రాజెక్టులోకి 34,588 క్యూసెక్కులు వస్తున్నది. జలాశయం 1405 అడుగులుకాగా, ప్రస్తుతం 13972.52 అడుగుల వద్ద నీటిమట్టం ఉన్నది. కౌలాస్ నాలా ప్రాజెక్టుకు 462 క్యూసెక్కుల ప్రవాహం వస్తున్నది. దీంతో ప్రాజెక్టులో నీటిమట్టం 456.60 మీటర్లకు చేరింది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 458 మీటర్లు.ఇక నిర్మల్ జిల్లాలోని స్వర్ణ ప్రాజెక్టులోకి 9200 క్యూసెక్కుల వరద వచ్చిచేరుతున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1183 అడుగులు కాగా, ప్రస్తుతం 1180 అడుగులు ఉన్నది. దీంతో అధికారులు 2 గేట్లు ఎత్తి 10 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కడెం ప్రాజెక్టుకు వరద పోటిత్తింది. దీంతో అధికారులు 14 గేట్లు ఎత్తి 84,269 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా, ఇప్పుడు 688.22 అడుగులకు చేరింది. జిల్లాలోని గడ్డెన్న జలాశయం పూర్తిస్థాయికి చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ 358.78 మీటర్లు కాగా, ప్రస్తుతం 358 మీటర్లుగా ఉన్నది.

# నెల్లూరులో విషాదం..

## ప్రభుత్వాసుత్రిలో ఆరుగురు చిన్నారులు మృతి

నెల్లూరు : నెల్లూరు జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ప్రభుత్వాసుపత్రిలోని ఎంఐసియు వార్డులో ఒకేరోజు 6గురు చిన్నారులు మృతి చెందారు. చిన్నారుల మృతికిగల కారణాలు తెలియరాలేదు.. ఆక్సిజన్ అందక చిన్నారులచనిపోయారని బందువులు ఆరోపిస్తూండగా.. వైద్యులు మాత్రం ఆక్సిజన్ సరఫరాలో ఇబ్బంది లేదని చిన్నారులు అనారోగ్యంతోనే మృతి చెందారని తెలుపుతున్నారు. చిన్నారుల మృతిపై విచారణ జరిపిస్తామన్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఓటరు జాబితా సర్వేలో వైసీపీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోంది

అమరావతి: వైసీపీ ప్రభుత్వంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ ట్విట్టర్‌లో విమర్శలు గుప్పించారు. "ఓటరు జాబితా తయారీ నుంచి ఫలితాల ప్రకటన వరకు మొత్తం ఎన్నికల ప్రక్రియలో నిష్పక్షపాతం, పారదర్శకతతో వ్యవహరించాలి. ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ వైసీపీ నేతలు బూత్ లెవల్ అధికారులతో పాటు.. ఏపీ వ్యాప్తంగా పలువురు వాలంటీర్లు ఇంటింటికి సర్వే ప్రక్రియలో భాగమవుతున్నారు. ఇది రాజ్యాంగ ఉల్లంఘన, ఏపీలో వైసీపీ అధికార దుర్వినియోగానికి పాల్పడింది. దీనిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి. ఏపీలో అవసరమైన నిబంధనలను తక్షణమే అమలు చేయాలి." అని పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఈ మేరకు భారత ఎన్నికల సంఘాన్ని జనసేన డిమాండ్ చేస్తోంది." అంటూ ఏస్పోక్స్‌పర్సన్ECI @rajivkumarec @CEOAndhraలను పవన్ కల్యాణ్ ట్యాగ్ చేశారు

# బెంగాల్ లో మణిపూర్ తరహా ఘటన..



మణిపూర్: ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో ఇద్దరు మహిళల్ని నగ్నంగా ఊరేగించిన ఘటన మరవకముందే పశ్చిమ బెంగాల్‌లోనూ అలాంటి ఘటనే తాజాగా చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. వివరాల్లోకి వెళితే..మాల్డా లోని పకువాహాట్ లో దొంగతనం చేశారన్న అనుమానంతో ఇద్దరు మహిళల్ని పట్టుకుని స్థానికులు చితకబాదారు. ఆపై అర్ధనగ్నంగా వీధుల్లో ఊరేగించారు. ఈ ఘటన రెండు మూడు రోజుల కిందట జరిగినట్లు తెలుస్తోంది. అయితే, ఇందుకు సంబంధించిన వీడియో మాత్రం తాజాగా బయటకు వచ్చింది.మరోవైపు ఈ ఘటనకు సంబంధించి తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. వీడియో వెలుగులోకి వచ్చిన తర్వాతే విషయం తెలిసిందన్నారు. బాధిత మహిళలు ఇద్దరూ దొంగతనం చేస్తూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడినట్లు తమ దర్యాప్తులో తేలిందన్నారు. ఘటనపై పూర్తి దర్యాప్తు చేపట్టి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మావోయిస్టు అగ్రనేత ఆర్కే భార్య శిరీష అరెస్ట్




ప్రకాశం జిల్లా: మావోయిస్టు అగ్రనేత, దివంగత ఆర్కే సతీమణి శిరీషను ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. నిన్న ప్రకాశం జిల్లాలో ఆమె నివాసంలో అదుపులోకి తీసుకున్న ఎన్ఐఏ అధికారులు నేడు ఆమెను అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. ఆర్కే డైరీ ఆధారంగా శిరీష, మరో మావోయిస్టు దొడ్డు ప్రభాకర్ తో కలిసి మావోలను రిక్రూట్ మెంట్ చేసుకుంటున్నట్లు గుర్తించామని వెల్లడించింది. ప్రభాకర్ కోసం గాలిస్తున్నట్లు తెలిపింది.

# వాలంటరీతో కలసి ఓటరు సర్వే

## బిఎల్ఓపై వేటు వేసిన కలెక్టర్



కర్నూలు: ఎన్నికల కమిషన్ ఆదేశాల పాటించకుండా వాలంటరీ తో కలిసి సర్వే చేసినవెల్దుర్తి బిఎల్ఓపై వేటు పడింది. కర్నూల్ కలెక్టర్ సృజన శనివారం సస్పెన్షన్ చేసింది. వీటిపై ఆర్డీవోకు విచారణ ఆదేశాలు జార్జ్ చేశారు. ముఖ్యంగా ఇటీవల కర్నూలు జిల్లాలో ఇంటింటికి ఓటర్ల సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అయితే ఇందులో నిర్లక్ష్యం వహించిన కర్నూల్ రెవిన్యూ డివిజన్ లోని వెల్దుర్తి మండల కేంద్రంలో బిఎల్ఓ, వాలంటరీ తో కలిసి ఇంటింటా సర్వే లో పాల్గొన్నారు. కలెక్టర్ డాక్టర్ సుజనా సస్పెన్షన్ ఆదేశాలు జారీ చేశారు. ఉదయం టెలికాన్ఫిడెంట్ ద్వారా. జిల్లా ఎన్నికల యంత్రాంగంతో సమీక్షించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయవద్దు ఒకవేళ నిర్లక్ష్యం చేస్తే. శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో ఇంటింటా. వాలంటరీ తో కలిసి సర్వే చేస్తే సస్పెన్షన్ ఉంటాయని సూచించారు.. నియోజకవర్గ ఆర్వో కూడా ఇందుకు బాధ్యుడు అవుతాడని హెచ్చరించారు..



# హాస్టల్స్ యొక్క భద్రత ప్రమాణాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ పి. జాషువా...





మచిలీపట్నం, జులై 22: ప్రజాపాలన జిల్లా ఎస్పీ పి.జాషువా ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని బాలికల సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, బాలికల పాఠశాలలు, కాలేజీలు మరియు హాస్టల్స్ ను సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ ఓ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు సందర్శించడం జరిగింది. బాలికలు నివసించే వసతి గృహాల వద్ద భద్రత ప్రమాణాలను అనగా కరెంటు సప్లై, కాంపౌండ్ వాల్స్, వాచ్మెన్, సీసీటీవీ కెమెరాలు ఉన్నవి లేనివి పరిశీలించి బాలికలతో మమేకమై వారికి దిశా చట్టం, దిశ యాప్ మరియు డయల్ 100 పై అవగాహన కల్పించి ఆపద సమయంలో వారు చేపట్టవలసిన చర్యల గురించి మరియు ఆ సందర్భంలో పాటించవలసిన మెళుకువలపై అవగాహన కల్పించడం జరిగింది. మహిళలు మరియు బాలికల భద్రత కొరకు మఫ్టీ డ్రెస్ లో స్పెషల్ టీమ్స్ ను ఏర్పాటు చేసి కాలేజీలు మరియు బాలికల వసతి గృహాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి విద్యా సంస్థలు మరియు వసతి గృహాల వద్ద నోటీసు బోర్డులో సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేయడం ద్వారా ఆపద సమయంలో లేదా ఎవరైనా అనుమానా స్పదంగా సంచరించే సమయంలో ఒక్క ఫోన్ కాల్ ద్వారా వారిని అదుపులోకి తీసుకొని విచారించి వారిని చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ తమ సెల్ ఫోన్ లో దిశ యాప్ ఇన్స్టాల్ చేసుకుని ఆపద సమయంలో డయల్ 100 లేదా దిశ యాప్ ద్వారా పోలీసు వారి సత్వర సహాయం పొందవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి. జాషువా మాట్లాడుతూ మహిళల భద్రత మరియు సంరక్షణలో కృష్ణా జిల్లా పోలీస్ ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందని, అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని బాలికల సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, బాలికల పాఠశాలలు, కాలేజీలు మరియు హాస్టల్స్ యొక్క భద్రత ప్రమాణాలపై సమీక్ష నిర్వహించినట్లు, ఏమైనా లోటుబాట్లు ఉంటే సంబంధిత శాఖల ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మహిళలు మరియు బాలికల భద్రత కొరకు మఫ్టీ డ్రెస్ లో ప్రత్యేక టీమ్స్ ను ఏర్పాటు చేసి అనుమానితులను మరియు ఆకతాయిలను అదుపులోకి తీసుకొని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి స్కూల్ కాలేజ్ మరియు హాస్టల్ వద్ద నోటీసు బోర్డులో సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ నెంబర్లు ఏర్పాటు చేసి ఏదైనా ఆపద సమయంలో ఆ నెంబర్కు ఫోన్ చేయడం ద్వారా వెంటనే స్పందించి సదరు అనుమానితులను మరియు ఆకతాయిలను అదుపులోకి తీసుకొని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విద్యార్థినిలకు గాని, బాలికలు గాని ఏదైనా భద్రత సమస్య తలెత్తితే వారు పోలీస్ స్టేషన్కు కూడా రాకుండా పోలీసు వారే వారి వద్దకు వెళ్లి వారి నుండి ఫిర్యాదును స్వీకరించేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ ఫోనులో దిశ యాప్ ను ఇన్స్టాల్ చేసుకుని ఆపద సమయంలో దిశా యాప్ మరియు డయల్ 100 సేవలు వినియోగించుకోవాలని కోరారు.

## పెద్దఎరికిపాడులోని గుంతలమయంగా మారినా రోడ్డను పూడ్చాలని జనసేన నీటిలోకి దిగి నిరసన



గుడివాడ : స్థానిక పెదఎరుకపాడులోని రోడ్లులేక మునిగిపోయిన గోతిలో నిలబడి నిరసన తెలిపిన జనసేన నాయకుడు డాక్టరు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) తదితరులు. శనివారం స్థానిక పెద్దఎరికిపాడులోని వార్పు సమీపంలో రోడ్డు గోతులు పడి నీరు చెరడం, పార్కు సమస్యలపై ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళిన పట్టించుకోకపోవడంతో జనసేన అర్కె అధ్వర్యంలో నీటిలో నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అర్.కె మాట్లాడుతూ గుడివాడ పట్టణ స్థానిక పెదఎరుకపాడ్డులో రోడ్లు గుంతల మయం కావడంతో వాహనాదారులు, స్కూలు పిల్లలు అనేక ఇబ్బంది పడుతున్నారన్నారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అడపా బాబ్జి పేరు మీద ఉన్న పిల్లల పార్కు ఏర్పాటు చేస్తామని రెండు సంవత్సరాలు కావస్తున్న కనీసం ఒక తట్ట మట్టి కూడా వెయ్యలేకపోవడం భాదకరమన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ఈ సమస్యలను పరిష్కంరిచాలని కోరారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, దివిలి సురేష్, పందిళ్ళ శీను, గంట అంజి, చరణ్ తేజ్, శివ, చరణ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి అధికారంలో వస్తే స్త్రీలకు, రైతులకు పూర్తి బరోసాను కల్పిస్తుంది: మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ



గుడివాడ : వైకాపా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తు రాష్ట్రాని రావణకాష్టాగా మార్చిందని టిడిపి అధికారంలో రావాలని ఇప్పటికే రాష్ట్రంలోని మహిళాలు, రైతులు, కార్మికులు, కర్షకులు, పేదలు ఎదురు చూస్తున్నరని మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ అన్నారు. శనివారం స్థానిక శ్రీవిఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి ప్రచార వాహనాన్నికి కొన్నకళ్ళ నారాయణ, తెలుగుమహిళా నేతలతో కలసి ప్రతేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రావితో కలసి అయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్త్రీలకు ,రైతులకు ,పేదలకు టిడిపి మ్యానిఫెస్టోలో ప్రత్యేకించి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రేపు జరగబోయే ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లో ఎవరు పోటీ చేసిన చంద్రబాబును చూసి ప్రజలు ఓటు వేయాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన చూసైన ప్రజలు కళ్ళు తెరవాలన్నారు. వైసిపి నేతలు ఉన్మాదుల మారుతూ, సాక్షాత్తు ఎమ్మెల్యేలే అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. మనకు భవిష్యత్తు ఉండాలంటే వైసిపి దుర్మార్గులను ఇంటికి పంపించి టిడిపితోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ అవుతుందన్నారు. నాకు ఒక అవకాశం ఇస్తే మన గుడివాడను అదర్శ గుడివాడగా మరుస్తాన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళాలు, నాయకులు, పాల్గొన్నారు.

## కటికల కాంతమ్మ మెమోరియల్ ఎడ్యుకేషనల్ అండ్ హెల్త్ కేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, ఆర్థిక సహాయం




పొన్నూరు ప్రజాపాలన ప్రతినిధి: పొన్నూరు మండలంలోని చింతలపూడి గ్రామములోని శ్రీమతి కటికల కాంతమ్మ మెమోరియల్ ఎడ్యుకేషనల్ అండ్ హెల్త్ కేర్ సొసైటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, ఆర్థిక సహాయముచేయుట జరిగినది. పొన్నూరు స్నేహ కార్యాలయంలో జరిగిన సభకు మండల విద్యాశాఖ అధికారి రుద్రపాటి శోభా చంద్అధ్యక్షత వహించి, కేకేఎం సంస్థ ద్వారా నిరుపేద విద్యార్థులకు అనేక రకాలుగా సేవలందిస్తూ, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపినారు. సంస్థ నిరుపేద విద్యార్థులకు సేవలందించి వారి విద్యాభివృద్ధికి ,హితోదికంగా సేవ చేయుట, "పుస్తకము లేక చదువు ఆపకూడదు "సిద్ధాంతానికి కట్టుబడి కృషి చేస్తున్న స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ కటికల సౌభాగ్య రావు గారిని అభినందించినారు. బాపట్ల స్నేహ క్లబ్ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ కాగిత వరప్రసాద్ మాట్లాడుతూ బాపట్ల పొన్నూరు పరిసర ప్రాంతాల్లో బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు సంస్థ పుస్తకాల రూపేనా స్కాలర్షిప్ రూపేనా, సహకారం అందించుట అభినందనీయమని ,సంస్థ గత 23 సంవత్సరాల నుంచి చేస్తున్న సేవలను కొనియాడినారు.మాస్టర్ కి టీవీ కంటెంట్ ఓనర్ గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు , విద్యార్థుల అవసరతను గుర్తించి వారికి కావలసిన మెటీరియల్ లను కేకేఎం సంస్థ ద్వారా అందించుట అభినందనీయమని అన్నారు. వారు ఇచ్చిన ప్రోత్సాహంతో విద్యార్థులు మరింత అభ్యున్నతికి వెళ్లాలని కోరినారు.కార్యక్రమంలో స్నేహ మాక్స్ సొసైటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి ప్రకాష్ ,స్నేహ సంస్థ అకౌంటెంట్ వంశీ, వెంకటేశ్వర్లు కార్తీక్ ,మోహన్,రవి , సలీమా పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలలో రెండు మాధ్యమాలలో పరీక్షలు నిర్వహించాలి: ఆం.ప్ర.విధ్యాపరిరక్షణ కమిటి



గుంటూరు:ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లో ప్రాథమిక పాఠశాల లను ముక్కలు చేయడం ఆపాలనీ, జి.ఓ.నెం.84,85,117 లను రద్దు చేయాలనీ ఎపిటిఎఫ్ ((1938) రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కట్టెబోయిన నరసింహారావు అన్నారు,గుంటూరు కలెక్టరు కార్యాలయం నందు దర్నా కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.యస్.యు.రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ యు.గనిరాజు మాట్లాడుతూ ఉన్నత పాఠశాల లో సమాంతర,మైనరు మాధ్యమాలను కొనసాగించాలనీ కోరారు.జిల్లా అధ్యక్షులు గోవిందు వెళాంగణిరాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ యం.వి.ప్రసాద్ మాట్లాడుతూ తరగతి గదిలో/ సెక్షన్ లో విద్యార్దుల గరిష్ఠ పరిమితిని గానీ వారంలో ఉపాధ్యాయుల గరిష్ఠ పిరిడియడ్ లను గానీ పెంచరాదానీఎయిడెడ్ పాఠశాల లను మూసివేత లు ఆపివేయాలనీ కోరారు. ఎపిటియఫ్ గుంటూరు జిల్లా ప్రదాన కార్యదర్శి మేకల సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రం లో 50,677 ఉపాద్యాయ పోస్ట్ ల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలనీపాఠశాల లను సి.బి.యస్.ఇ కు అనుభందం చేయరాద అని కోరారు.. ఐ.ఏఫ్ టి యు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ యన్.వి.క్రిష్ణ మాట్లాడుతూ. ప్రజా వ్యతిరేక " జాతీయ విద్యావిదానం..2020" ను రాష్ట్రం లో అమలుచేయరాదుకోరారు.ఎ.ఐ.యస్.ఏఫ్ నగర నాయుకులు డేవిడ్,కిరణ్ మాట్లాడుతూశాస్త్రీయ దృకృధాన్ని కలిగించే,సంస్కరణోధ్యమం, స్వాతంత్రోద్యమం, అనంతరం సామాజిక అసమానతలను వ్యతిరేకంగా నిరాశ్రీయుకరణకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమం పాఠాలను తొలగించరాదు.ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ టి.నాగేశ్వరరావు మాట్లాడుతూ చరిత్రనుమతోన్మోద,మనువాద దృకృధం లో మార్చడాన్ని మానుకోవాలి.విధ్యను రాష్ట్ర జాబితాకి తిరిగి మార్చాలి.ఈ కార్యక్రములో విద్యాపరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ మతి రాజకుమారి గారికిడిమాండ్ లు తో కూడిన వినతి పత్రమును అందించారు.మేకల సుబ్బారావు ప్రదాన కార్యదర్శి గుంటూరు.

## మా రూటు సెపరేటు..

(మొదటి పేజీ తరువాయి)

కానీ ఈ రెండు కూటములకు సమ దూరం పాటిస్తూ తమ సొంత బలాన్ని చాటుకోవాలని చూస్తున్న ఆ రాజకీయ పార్టీలు ఒక కూటమిగా మాత్రం లేవు. ఎవరికి వారు తమ తమ రాష్ట్రాల్లో తమ పట్టు నిలుపుకుంటే చాలు అన్నట్టుగా ఉన్నాయి. దేశంలోని పార్టీలన్నీ రెండు జట్లుగా విడిపోయిన తరుణంలో ఒంటరిగా ఈ రెండు కూటములను ఎదుర్కోవడం అంత సులభమేమీ కాదు. అసెంబ్లీ ఎన్నికల వరకు తమ పట్టు నిలుపుకోగలిగినా.. లోక్సభ ఎన్నికల వరకు వచ్చేసరికి ఈ తృతీయ తటస్థ రాజకీయ పార్టీలకు సవాళ్లు తప్పవని అర్థమవుతోంది. నిజానికి ఈ తరహా సవాళ్లను 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఒడిశాలోని బిజూ జనతా దళ్ అధినేత ఒడిశాలో ఎదుర్కొన్నారు. ఏకకాలంలో జరిగిన అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల్లో ప్రజలు అసెంబ్లీలో బీజేడీకి అనుకూలంగా ఓటేసి, పార్లమెంట్ విషయంలో కొంత బీజేపీ వైపు మొగ్గు చూపిన పరిస్థితి కనిపించింది. నేటి భారత రాజకీయాల్లో అపర చాణక్యుడి మాదిరిగా వ్యూహాలు రచించడంతో దిట్టగా పేరు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు (కేసీఆర్) కూడా ఇలాంటి పరిస్థితిని ముందే ఊహించినట్టున్నారు. అందుకే ఏకకాలంలో జరగాల్సిన అసెంబ్లీ, లోక్సభ ఎన్నికలను విడదీసి, ముందే ప్రభుత్వాన్ని రద్దు చేసుకుని మరీ అసెంబ్లీ ఎన్నికలను విడిగా ఎదుర్కొన్నారు. ఆ ఎన్నికల్లో సునాయాసంగా ఘన విజయం సాధించిప్పటికీ, కొద్ది నెలల వ్యవధిలో జరిగిన లోక్సభ ఎన్నికల్లో మాత్రం జాతీయ పార్టీలతో ప్రతిఘటన ఎదుర్కోక తప్పలేదు. ఒక్క ఆంధ్రప్రదేశ్లో మాత్రమే ఏకకాలంలో జరిగిన అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఆధిపత్యాన్ని ప్రదర్శించగలిగింది.

## అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు: మండల జేసీ కన్వీనర్ భాస్కర్ ప్రసాద్



ఆగిరిపల్లి జులై 22 ,ప్రజా పాలన (ప్రతినిధి): అర్హులైన ప్రతి ప్రతి కుటుంబానికి జగనన్న సంక్షేమ ఫలాలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం యొక్క లక్ష్యం అని మండల సచివాలయాల కన్వీనర్ నండూరి భాస్కర్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆగిరిపల్లి టు సచివాలయంలో ఆగిరిపల్లి గ్రామ సర్పంచ్ చవటపల్లి లక్ష్మీ విక్టర్ బాబు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి పి వెంకటరత్నం మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన 1487 మందికి సంక్షేమ పథకాలతో పాటు 11 రకాల ధ్రువపత్రాలను అందజేసినట్టు తెలిపారు. వడ్లమాను ఎంపీటీసీ సభ్యులు రాణి మేకల సత్యనారాయణ లాయరు మాట్లాడుతూ గత ప్రభుత్వాలతో పోల్చుకుంటే వైసిపి ప్రభుత్వం అద్భుతంగా పరిపాలన కొనసాగిస్తుందన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతిగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి గూడెం గ్రామ సర్పంచ్ జలసూత్రంకొండలరావు ,డిప్యూటీ మండల రెవెన్యూ అధికారి పవన్ కుమార్, మండల అభివృద్ధి అధికారి పి శంకర్రావు, ఆగిరిపల్లి ఎంపీటీసీ సభ్యులు ఎస్.కె షంశున్, సాదం గోపీనాథ్, ఈవోపీఆర్డి బొల్లినేని ప్రసాద్, హౌసింగ్, విద్యుత్ పంచాయతీరాజ్ ఏఈలు, ఏపీవో, ఐసిడిఎస్ సూపర్వైజర్,వెలుగు సీసీ వివిధ శాఖల మండల అధికారుల్వులంటీర్లు, గృహ సారథులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర విజయవంతం చేయండి



నూజివీడు, జూలై 22, ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డివైఈవో సేవ్యా అన్నారు. నూజివీడు పట్టణంలోని ఎస్ఆర్ఆర్ బాయ్స్ హై స్కూల్ ఆవరణములో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కబడ్డీ, కోకో, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ ఆటల పోటీలలో 17 ఏళ్లు నిండిన బాల, బాలికలు పాల్గొనవచ్చు అని సూచించారు. ఈ ఆటల పోటీలను ముందుగా గ్రామస్థాయిలో, మండలం నుంచి నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తారని, విజేతలైన క్రీడాకారులతో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఆటల పోటీలో నాకౌట్ పద్ధతిలో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సబ్ జోన్ సెక్రటరీ బి సుకుమార్, టేబుల్ టెన్నిస్ కోచ్ శేఖర్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అప్పారావు, సబ్ జోన్ మండల ఇన్చార్జులు అలీ ఖాన్, రాజేంద్రప్రసాద్, శివ నాగేందర్ రావు, సతీష్, వ్యాయామ ఉపాధ్యాయులు లక్ష్మీ, వనజ, రాణి, ఆరతి, సుగుణ రావు, ప్రభాకర్, నాగేశ్వరరావు, సుధాకర్, ప్రమీల, రాజరాజేశ్వరి, సుమలత, నియోజకవర్గ ఇన్చార్జి పి రవీంద్ర పాల్గొన్నారు.

## గ్రేడ్-3 నండి 2గా మారుస్తూ జీవోను విడుదల చేయాలి: గ్రామ వార్డు సచివాలయం హెల్త్ సెక్రెటరీల అసోసియేషన్



గుడివాడ : 2సంIIలు ప్రొబిషన్ పూర్తి చేసిన గ్రామ వార్డు సచివాలయం హెల్త్ సెక్రటరీలకు గ్రేడ్ 3నుండి 2గా పదోనతి కల్పించాలని కోరుతూ గ్రామ వార్డు సచివాలయం ఏఐటీయుసి హెల్త్ సెక్రటరీల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు కొడాలి సునీత అధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి గోపిచంద్కు విన్నతి పత్రాన్ని అందజేశారు. శనివారం స్థానిక సెల్డర్పేటలోని అర్బన్ హెల్త్ సెంటర్లో హెల్త్ సెక్రటరీల అసోసియేషన్ అద్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు సునీత మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు176 జీవో ప్రకారం 2సంIIలు ప్రొబిషన్ పూర్తి చేసిన గ్రామ వార్డు సచివాలయం హెల్త్ సెక్రటరీలకు గ్రేడ్ 3నుండి 2గా పదోనతి కల్పించాలన్నారు. హెల్త్ సెక్రటరీలకు బయోమేట్రిక్పై వెసులుబాటు కల్పించాలన్నారు. 49 అన్లైన్ యాప్ళలను తగ్గించి పనిభారం, ఒత్తిడి తగ్గించాలన్నారు. యూనిఫామ్లు, ట్రాన్స్ఫర్ల సౌకర్యం కల్పించాలని, తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరూతూ విన్నతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డివిజన్ అధ్యక్షురాలు సులక్షణ, సభ్యులు చిన్ని, రజనీకూమరి, మాదవి, భావానీ, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు కూడా ప్రజాసేవలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరుల పాడు జూలై 22 ప్రజా పాలన ప్రతినిధి మండల పరిధిలో వీరులపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే పాల్గొన్నారు శనివారం ఆయన పుట్టినరోజు అయి నప్పటికీ ఈ క్యాంపులో పాల్గొనడం ఆయన నిరాడం బరతకు ని లువుటద్దం శనివారం ఉదయం ప్రతి గ డపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకా లను వివరిస్తూ – ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇ చ్చిన మాటే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని తెలిపా రు. నాలుగేళ్లలో ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన 98. 5% హామీలను నెరవేర్చడం ద్వారా వైయస్ జగన్ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని, పేదరికం నుంచి కుటుంబాలను పైకి తీసుకురావడం లక్ష్యంగా మేనిఫె స్టోలో చెప్పని అంశా లను కూడా పథకాల రూపంలో అమలు చేశారన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో పెండింగ్లో ఉన్నప్రాజెక్టులు పూర్తి చేయాలని సి పి యం డిమాండ్

ఆదోని ప్రజాపాలన ప్రతినిధి: జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి



చేయాలని పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, స్థానికంగా గ్రామా ల్లో ఉన్న మౌలిక సదుపాయాలు మరియు రోడ్లు స్మశాన వాటిక తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూలై 26 నుండి 31 వరకు ఆదోని నుండి కర్నూలు వరకు సిపిఎం పార్టీ చేపట్టిన మహా పాదయాత్ర జయప్రదం చేయాలని కోరుతూ ఆదోని మండలంలో మూడో రోజు జీపు జాత పెద్ద తుంబలం కుప్పగల్లు, బలే కళ్ళు, గనేకల్, పాండవగల్లు, జాలమంచి దొడ్డనకేరి, కొత్తూరు, మాంత్రికి పెసలబండ సుల్తానాపురం కపటి, నాగలాపురం, గ్రామాల్లో కొనసాగింది.ఈ జీప్ జాతాలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే లింగన్న మండల కార్యదర్శి వర్గ సభ్యులు బి వీరారెడ్డి, డి రామాంజనేయులు, శాఖ కార్యదర్శి పాండురంగ, పార్టీ సభ్యులు నరసరెడ్డి, తాయన్న, హనుమంత్ రెడ్డి, స్థానిక నాయకులు హనుమంత్ రెడ్డి, దొడ్డనకేరి కమల్నాత్ ,ఈరన్న కొత్తూరు రంగనాథ్, పాల్గొన్నారు

## మణిపూర్లో మే 4న మహిళలపై జరిగిన దాస్తీకాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం: బీఎస్పీ



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి : బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ గత మే నెల నాలుగో తారీఖున మణిపూర్ లో కుకీ తెగకు చెందిన ముగ్గురు మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించడం వారిపై అత్యాచారం చేయడం నేటి ఆధునిక యుగంలో జరిగిన తీవ్ర అనాగరిక చర్యని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బిజెపి పాలిత రాష్ట్రాలలో అనేకచోట్ల స్త్రీల పైన అత్యాచారాలు అఘాయిత్యాలు దళితులు మైనార్టీలు పేదవర్గాలపైన అమానుషమైన దాడులు జరగడం దారుణమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ, కర్నూలు జిల్లా ఇన్చార్జి %డ% కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్ అరుణ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా అపర దేశభక్తులమని చెప్పుకునే బిజెపి ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థల కార్యకర్తలు నాయకులు ఇటువంటి సభ్య సమాజం తలదించుకునే సంఘటనలకు పాల్పడడం అనేది వారి నైతిక విలువలను బహిర్గతం చేస్తుందని వారు విమర్శించారు మణిపూర్లో ఉద్దేశపూర్వకంగానే ఆర్ఎస్ఎస్ వాళ్లు మోయనీల వెనుక ఉండి కుకీలపై దాడులు జరిపిస్తున్నారని ఎందుకంటే కుకీలు కక్రిస్టియన్లుగా ఉండడమే వారి దయనీయమైన స్థితికి కారణం అని చెప్పి తెలియజేశారు. ప్రధానమంత్రి మోడీ గారు గత రెండు నెలలుగా మణిపూర్ లో జరుగుతున్న మారణ హెూమం గురించి ఒక్క మాట కూడా మాట్లాడకుండా విదేశీ యాత్రలు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా గారు మొక్కుబడిగా మణిపూర్ణ సందర్శించి ఎటువంటి ప్రయోజనం లేకుండా వెను తిరగడం వీరి చేతగానితనమా వీరి బలహీనవర్గాలపై వీరి ప్రతీకారమా ప్రజలు ఆలోచించాలని వారు కోరారు దీని కి బాధ్యత వహించి మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు మణిపూర్లో దేశంలో మొన్న మధ్యప్రదేశ్లో ఒక బిజెపి ఎమ్మెల్యే అనుచరుడు తప్ప తాగి గిరిజన యువకుడి ముఖంపై మూత్రం పోయడం ఆంధ్రప్రదేశ్లో ఒక గిరిజన యువకుడి మోహంపై మూత్రం పోయడం తీవ్రంగా కొట్టడం ఇది మనువాదుల అనాగరిక చర్యలకు నిదర్శనం అని వారు అన్నారు ఇటువంటి చర్యలు జరగకుండా ఆపకపోతే రాబోయే 2024 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కర్నూల్ అసెంబ్లీ అధ్యక్షులు మధు శేఖర్, కర్నూలు నగర సాదిక్ భాషా, కోశాధికారి వి. రాజేష్, కేశన్న, ఆర్.సవరన్న, యం. విజయ్, సురేష్, సౌలు రాజు, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ బాధిత మహిళలకు న్యాయం చేయాలి



నరసాపురం, జూలై 22 (ప్రజాపాలన ప్రతినిధి) :మణిపూర్ లో కుకీ గిరిజన తెగకు చెందిన ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి వారిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటనను చూస్తుంటే భారతదేశంలో మహిళల పరిస్థితి ఎంత దిగజారి పోయిందో అర్థమవుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. సభ్య సమాజం తలదించుకోవాల్సింది ఈ దారుణమైన, అమానవీయమైన సంఘటన గురించి కాదని మే 4 న ఈ సంఘటన జరిగితే 77 రోజుల తర్వాత కూడా స్పందించని ప్రధాన మంత్రిని, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని, రాష్ట్ర మహిళా కమిషన్ ను, జాతీయ మహిళా కమిషన్ ను చూసి సభ్య సమాజం తల దించుకోవాలని డాక్టర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. బాధితమహిళలలో ఒకరి భర్త కార్గిల్ యుద్ధంలో దేశంకోసం పోరాడారని శాంతి పరిరక్షక దళ సభ్యుడిగా శ్రీలంకలోనూ పనిచేశారని కానీ స్వదేశంలో స్వంత ఊరి వారి నుండి భార్యను కాపాడుకోలేక పోయారని అన్నారు. పోలీసులు కూడా ఆ అత్యాచార మూకకు స్వేచ్ఛ ఇచ్చారంటే శాంతి భద్రతల పరిస్థితులు ఎంత దిగజారి పోయాయో అర్థమవుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో మహిళా కమిషన్ వైసిపి కమిషనుగా ఏ విధంగా మారిపోయిందో అదే విధంగా జాతీయ కమిషన్ బిజెపి కమిషనుగా మారి పోయిందని చెప్పడానికి మహిళా కమిషన్ మాజీ సభ్యురాలిగా సిగ్గుపడుతున్నాను, బాధపడుతున్నానని ఆమె అన్నారు. 2019 లో రాహుల్ గాంధీ చేసిన రాజకీయ వ్యాఖ్యలకు వెంటనే స్పందించి జాతీయ కమిషన్ తరపున ఛైర్ పర్సన్ రేఖాశర్మ నోటీసులు ఇచ్చారని. పార్లమెంటులో తనను తాను సమర్ధించుకోవడానికి భయపడిన మోదీ మహిళ ( నిర్మలా సీతారామన్ ) కు బాధ్యత అప్పగించి దాక్కున్నారని రాహుల్ వ్యాఖ్యానించారని దీనిపై రాహుల్ కు నోటీసులు ఇచ్చి సమాధానం ఇచ్చేవరకు వదలని రేఖా శర్మ మణిపూర్ విషయంలో మాత్రం తనకు ఏం బాధ్యత లేనట్లు వ్యవహరించడం చాలా దారుణమైన విషయమని రాజ్యలక్ష్మి మండిపడ్డారు. మహిళా కమిషన్ ప్రభుత్వాలకి ఊడిగం చేయడానికి కాదని అన్యాయం జరిగిన మహిళలకు న్యాయం చేయడానికని మణిపూర్ బాధిత మహిళలకు న్యాయంచేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ రాజ్యలక్ష్మి డిమాండ్ చేశారు.

## మణిపూర్లో రాజ్యాంగ, మానవ హక్కులను కాపాడాలి

**జై భీమ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్**



పల్నాడు జిల్లా. సత్తెనపల్లి. జూలై 22 (ప్రజాపాలన ప్రతినిధి.): మణిపూర్ లో జరుగుతున్న మారన హెూమాన్ని నియంత్రించి రాజ్యాంగ, మానవ హక్కులను కాపాడాలని లిజై భీమ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్లి చేశారు. లిజై భీమ్ భారత్ పార్టీలి ఆధ్వర్యంలో శనివారం పల్నాడు జిల్లా లిసత్తెనపల్లిలి తాలూకా సెంటర్ జరిగిన లినిరసనలి కార్యక్రమంలో అయిన మాట్లాడారు. గతంలో తాలిబన్లు మహిళలను అగౌరపరుస్తున్న దృశ్యాల్ని చూసి విమర్శించిన భారతీయులు మణిపూర్ లో ముగ్గురు మహిళలను వివస్త్రల్ని చేసి ఊరేగిస్తూ అత్యాచారం చేసిన ఘటనలో కేంద్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యహరించటం శోచనీయమని పేర్కొన్నారు. సుమారు మూడు నెలలుగా మైయితీలు కుకీ, నాగ, మిజో తెగల పై దాడులకు తెగపడుతుంటే లిప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షాలి లు వేడుక చుస్తున్నారన్నారు. నిన్న బయటపడిన మహిళలను వీడియో ప్రపంచ వ్యాప్తంగా నిరసన వెల్లి వెతుతుంటే కంటి తుడుపుగా ప్రధాని మాట్లాడారని చెప్పారు. లిఇదేనా వెలిగిపోతున్న దేశం..... ఇదేనా మేక్ ఇన్ ఇండియా.... ఇదేనా మేడిన్ ఇండియాలి..అంటూ ఎద్దేవా చేశారు. వెంటనే మణిపూర్ లో శాంతిని స్థాపించి ప్రజల్లో గూడు కట్టుకున్న అభద్రతా భావాన్ని తొలగించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఈ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాలపై దాడులు పెరిగిపోతున్నాయని వాపోయారు. మొన్న లిఒంగోలులో గిరిజన వ్యక్తిపై కొంత మంది దాడి చేసి నోట్లో మూత్రం పోసి సభ్యసమాజాన్ని తలదించుకునేలి విధంగా చేశారన్నారని తెలిపారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి కి చీమ కుట్టినట్టు కూడా లేదాన్నారు. మధ్యప్రదేశ్ లో ఓ వ్యక్తి గిరిజనుడి పై మూత్రం పోయడంతో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బాధితుడిని పిలిచి కాలుకడిగాడని గుర్తు చేశారు. కానీ ఈ రాష్ట్రంలో ఒంగోలు ఘటన జరిగి ఇన్ని రోజులు అవుతున్నా కేసులో పురోగతి లేదాన్నారు. కేంద్ర, రాష్ట్రం లో శాంతి, భద్రతల చొరవచూపి రాజ్యాంగం, మానవ హక్కుల అమలు జరిగే విధంగా అధికారపక్ష నాయకులు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. అంబేడ్కర్ ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడు లిదావులూరు కోటేశ్వరరావులి , మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు లిగుంటూరు ఆశీర్వాదంలి లు మాట్లాడారు. అనంతరం నాయకులు లిఅంబేడ్కర్లి విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. తొలుత పలువురు విగ్రహానికి పులా మాలలు వేసి నివాళులర్పించారు. ఈనేపధ్యంలో మణిపూర్, ఒంగోలు ఘటన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాంతగి సుధాకర్ రావు, లిమహంకాళి వెంకట్రావ్ , మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు కూచిపూడి జాన్ బాబు, బలిజెపల్లి సతీష్, పైర్ల శ్రీకాంత్, తురక నవీన్, జెర్రిపోతు లొకేష్, జమళ్ళమూడి మార్కు, నలబోలు రాజా తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ల తప్పిదానికి స్కానింగ్ సెంటర్ల్ బలి







గండేపల్లి జూలై 22: డాక్టర్లు తప్పిదానికి స్కానింగ్ సెంటర్లను బలి చేస్తున్నారు గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట హైవే ని ఆనుకుని ఉన్న ఆదిత్యఆసుపత్రిలో గండేపల్లి మండలం లో తాళ్లూరు గ్రామం నుండి గర్భిణీ స్త్రీ ఆసుపత్రికి రాగా ఆమెను స్కానింగ్ సెంటర్ కి పంపించినారు స్కానింగ్ చేసి స్కానింగ్ రిపోర్ట్ డాక్టర్ గారికి పంపించగా స్కానింగ్ రిపోర్టు ద్వారానే వైద్యం చేస్తారు కానీ స్కానింగ్ సెంటర్ వారి బాధ్యత స్కానింగ్ తీయడం వరకు మాత్రమే, దానిలో ఏ సమస్య ఉన్నా డాక్టర్ సలహా మేరకు మందులు వాడిస్తారు కానీ అటు డాక్టర్ ఇటు పేషెంట్ తరపు వాళ్ళు కూడా స్కానింగ్ సెంటర్ వారినితప్పు పట్టడం ఎంతవరకు సమాజం డాక్టర్ పంపించిన చిటీ ప్రకారమే స్కానింగ్ లు బ్లడ్ టెస్ట్ లు చేస్తారు వాటిలో ఉన్న ప్రాబ్లమ్స్ బట్టి డాక్టర్ వైద్యం చేస్తారు కానీ నీలాద్రి పేటలో నోరు వారిదే రాజ్యం ఉన్నట్టుగా స్కానింగ్ సెంటర్ వారిని బలిచేస్తున్నారు

## జనసేన ఆధ్వర్యంలో డోర్ టు డోర్ డోర్ ఓటర్ లిస్ట్ సర్వే



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూలై 22: ఆనందపురం గ్రామపంచాయతీ లో డోర్ టు డోర్ ఓటర్ లిస్ట్ సర్వే కార్యక్రమంలో ఆనందపురం జనసేన పార్టీ నాయకులు కుప్ప రామలక్ష్మి ముడసల శ్రీను బూత్ నెంబర్ 94 బి ఎల్ ఓ బూత్ లెవెల్ ఆఫీసర్ అప్పలరాజు ను ఆనందపురం గ్రామ సచివాలయం లో మర్యాద పూర్వకంగా కలసి మాట్లాడుతూ ఆనందపురం గ్రామంలో ఓటర్ లిస్ట్ సమస్యల పైన చర్చించి అదేవిధంగా చనిపోయిన వాళ్ళ ఓటర్ డిలీట్ చేసి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతీ యువకులకు ఓటు హక్కు నమోదు చేయాలని కోరడం జరిగింది ఇందుకు సంబంధించి ఆనందపురం గ్రామంలో వాటర్ లిస్ట్ సంబంధించి ఎటువంటి సహాయం కావాలన్నా జనసేన పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కుప్ప రామలక్ష్మి ముడసల శ్రీను బూత్ లెవెల్ ఆఫీసర్ అప్పలరాజు కి తెలియజేయడం జరిగింది

## ప్రజా సింహగర్జన విజయవంతం చేయండి: బీసీ నాయకుడు గొంప శివ కుమార్

జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ బీసీ, ఎస్సి, ఎస్టీ ప్రజానీకానికి గొంప శివకుమార్ యాదవ్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేసారు.అణగారిన ప్రజలారా అణగాత్రోక్కబడుతున్న నా



బహుజన సోదరలు లారా స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయ్యింది కానీ ఇప్పటికి నా బహుజన సోదరుల ప్రతి రంగంలో కూడా అణగత్రోక్కబడుతూనే ఉన్నారు దానికి కారణం మనలో చైతన్యం లోటు.రాజ్యం ఏలేది వాళ్ళు పాలించేది వాళ్ళు కేవలం జెండాలు మోయడానికి ఆరాటపడేలా ఒక బానీషాల తయారుచేసారు ఇంతకాలం. ఇకపై ఈ జెండాలా మోత ఆపుదాం .రామచంద్ర యాదవ్ అన్న పెట్టబోయే సింహ గర్జ కి లక్షలాదిగా తరలి వెళ్దాం మన మద్దతు తెలియపరుద్దాం.రేపు అనగా 23-07-2023 ఆదివారం గుంటూరులో నాగార్జున విశ్వ విద్యాలయం లో జరగబోయే సింహ గర్జనకి స్వాగతం పలుకుతూ ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి ప్రతి ఒక్కరు తరలి రావాలని గుంటూరు వెళ్ళటకు ఏ ఇబ్బంది లేకుండా బస్సుతో పాటుగా భోజనం సదుపాయం కూడా ఏర్పాటు చేశానని తెలియపరుస్తున్నాను. ఈ రాష్టం లో రాక్షసా రాజ్యం నడుస్తుంది దళితులకను,నా బహుజన సోదరులను ఎన్నో అన్యాయాలకి అక్రమాలకి గురిచేస్తున్నారు. ఇంకెన్నాళ్లు ఈ పాలనా, ఇంకెన్నాల్లు ఈ దౌర్జన్యం, ఈ అన్యాయాలా నుంచి కాపాడడానికి, రక్షంచడానికి, మనకి అండగా, కొండగా, అంతకుమించి ధైర్యాన్ని ఇస్తూ మనకోసం, మనందరి కోసం బోడె రామచంద్ర యాదవ్ అన్న రాష్ట్రములో నూతన రాజకీయ పార్టీ ని ఏర్పాటు చేస్తున్నారు.కావున ప్రతి ఒక్కరు తనకు తానుగా నాది నా జాతికోసం అని రామచంద్ర యాదవ్ తలపట్టిన ఈ మహా యజ్ఞం కి మద్దతుగా రావాలని కోరుకుంటున్నాను.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
ఆదివారం 23, జులై 2023

# కేంద్రమే చాలా చేసింది!

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కొత్తగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రానికి ఏం చేసింది? ఇది ప్రధానంగా అధికార బీఆర్ఎస్‌తో పాటు కాంగ్రెస్ తదితర పక్షాల నుంచి వస్తున్న ప్రశ్న. సామాన్యులు ఇలాంటి అబద్ధ ప్రచారాన్ని నమ్మకపోయినప్పటికీ, కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఒక్కరికీ వాస్తవాలు తెలుసుకోవలసిన అవసరం ఉంది. అందుకే రాష్ట్రంలో మహాసంపర్క్ అభియాన్ పేరుతో బీజేపీ పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టింది. ఇంటింటికీ వెళ్ళి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఇప్పటిదాకా ఏం చేసిందీ, ఏయే పథకాలకు ఎన్నేసి నిధులు ఇచ్చిందీ అన్న అంశాల్ని వివరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కూడా తెలియజేస్తున్నారు. కేంద్రం రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న సహకారం విషయాన్ని ఒకసారి పరిశీలిద్దాం. పన్నుల వాటా పంపిణీలో తెలంగాణకు కేంద్రం అందించిన నిధులు రూ.ఒక లక్షా 78 వేల కోట్లుబీ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఇచ్చిన నిధులు రూ.4 లక్షల 99 వేల కోట్లుబీ వివిధ వర్గాల ప్రజలకు అందించిన వ్యక్తిగత రుణాలు రూ.9 లక్షల 26 వేల కోట్లుబీ ఎంపీ లాడ్స్ ద్వారా తెలంగాణ ఎంపీలకు కేటాయించిన నిధులు రూ.983 కోట్లుబీ 2014 రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం అందించిన సహాయం రూ.2250కోట్లుబీ రామగుండంలో కొత్త పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం అందించిన సాయం రూ.10,998కోట్లు. మన రాష్ట్రంలో ప్రధానమైన వ్యవసాయ రంగం కోసం కేంద్రం రూ.లక్షా 58 వేల కోట్లుబీ 11 సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.2302 కోట్లుబీ రైతులకు ఇప్పటిదాకా ఒక్క ఎరువుల సబ్సిడీ కిందనే రూ.33,000కోట్లు అందజేసింది. మోదీ ప్రభుత్వం ప్రతి యూరియా బస్తాకు రూ.2,236బీ ప్రతి డీఏపీ బస్తాకు రూ.2,422 సబ్సిడీ అందిస్తోంది. ప్రతి రైతుకు ఏటా ఒక్కో పంటకు ఒక ఎకరానికి రెండు బస్తాల యూరియా, రెండు బస్తాల డీఏపీ అవసరం. వీటికి కేంద్రం అందిస్తున్న సబ్సిడీ రూ.9,316. ఒక ఏడాదిలో ఒక్కో రైతు రెండు పంటలు పండిస్తాడు. ఈ లెక్కన ఒక్కోరైతుకు రూ.18,632తోపాటు కిసాన్ సమ్మాన్ యోజన (నగదు బదిలీ) కింద ఒక్కో రైతుకు రూ.6000 ఆర్థిక సహాయాన్ని కలిపితే ఒక్కో ఎకరంపై తెలంగాణ రైతుకు కేంద్రం నుంచి ఏడాదికి రూ.24,632 అందుతున్నది. ఈ రకంగా రాష్ట్రంలోని 39 లక్షల 50 వేల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెబుతున్న రైతుబంధు కంటే ఈ సహకారం గొప్పది కాదా? అలాగే వరి సేకరణను గతంలో కంటే కేంద్రం 6 రెట్లు పెంచి రూ.1.24 లక్షల కోట్లు ఖర్చు చేసింది. 2014 నుంచి జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్.సి.డి.సి.) తెలంగాణలో రూ.23,948కోట్లు పంపిణీ చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటున్న గొర్రెల పథకానికి మొత్తం నాలుగు లక్షల గొర్రెల పెంపకం యూనిట్లతో సహా పశు సంపద అభివృద్ధికి రూ.4,533 కోట్లు కేంద్రం నిధులిచ్చింది. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రామగుండంలో రూ.5,338కోట్లతో రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పునరుద్ధరించింది. దీంతో తెలంగాణ రైతులకు ఎరువులకు ఇబ్బంది లేకుండా పోయింది. కరోనా మహమ్మారి నుంచి తెలంగాణ ప్రజలను కాపాడడానికి 7.8 కోట్ల కరోనా టీకా డోసులు ఉచితంగా ఇవ్వగా ఇందుకోసం రూ.1800కోట్లు కేంద్రం వ్యయం చేసింది. రాష్ట్రానికి ఆక్సిజన్ ప్లాంట్లు కేంద్రం ముందే మంజూరు చేసినా రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. దీంతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శ్రద్ధ తీసుకొని గాంధీ తదితర ఆసుపత్రులలో యుద్ధ ప్రాతిపదికన 50కి పైగా ప్లాంట్లు ఏర్పాటు చేయించారు. కేంద్రం ఆయుష్మాన్ భారత్ పేరుతో ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల దాకా వైద్య సేవల కోసం అందిస్తోంది. ఈ పథకం కింద రాష్ట్రంలో ఇప్పటికే 5.88 లక్షల మంది రూ.2,342కోట్ల విలువైన వైద్య సేవలు ఉచితంగా పొందారు. కరోనా సమయంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకంలో చేరి ఉంటే వేలాదిమంది నిరుపేదలు తమ ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉండేది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ కేంద్రానికి మంచి పేరు వస్తుందోనని ఈ పథకంలో చేరలేదు. స్వచ్ఛభారత్ కింద రాష్ట్రంలో రూ.3,744 కోట్లతో 31.2 లక్షల మరుగుదొడ్లను కేంద్రం నిర్మించింది. నిరుపేదలకు పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రూ.18.52 లక్షల కోట్ల ఆహార సబ్సిడీ అందించింది. 2014 నుంచి జాతీయ ఆహార భద్రత కింద తెలంగాణలో ఉచితంగా 115 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు పంపిణీ చేయగా ఇందుకోసం రూ.27,612 కోట్లను కేంద్రం ఖర్చు చేసింది. రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా కేంద్రం రూ.6,438 కోట్లతో పాటు 4549 హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లు, బస్తీ దవాఖానాల కోసం రూ.902కోట్లు అందించింది. దేశంలో తొలిసారిగా హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుకు సమాంతరంగా ఔటర్ రింగ్ రైల్వే లైన్ ప్రాజెక్టును నిర్మించాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇటీవల ప్రకటించారు. మోదీ ప్రభుత్వం వచ్చాక 3 కొత్త రైల్వే లైన్లు, 335 కిమీ మేర 10 రైల్వే ప్రాజెక్టుల డబ్లింగ్ పనులు పూర్తయ్యాయి. రూ.30,062 కోట్ల వ్యయంతో 1645 కిమీ కొత్త రైల్వే లైన్ల పనులు పూర్తయ్యాయి. ఎం.ఎం.టి.ఎస్. రెండో దశ పనుల కోసం కేంద్రం తన వాటా నిధులకు మించి రూ.1,153 కోట్లు విడుదల చేసినా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాలో కేవలం రూ.279 కోట్లు మాత్రమే విడుదల చేసింది. ఇవేగాక కేంద్రం రూ.521 కోట్లతో కాజీపేటలో రైల్వే వ్యాగన్‌ల ఫ్యాక్టరీ, పీరియాడిక్ ఓవర్ హాలింగ్ వర్క్ షాప్ ఏర్పాటును 2024 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనులు చేయిస్తున్నారు. దీనితో 3000 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. సికింద్రాబాద్ తిరుపతి, సికింద్రాబాద్ విశాఖపట్నంల మధ్య రెండు వందే భారత్ రైళ్లను కూడా ఇటీవల ప్రధాన మంత్రి మోదీ ప్రారంభించారు. అలాగే గ్రామీణాభివృద్ధిలో భాగంగా 12,769 గ్రామ పంచాయతీలకు 14వ ఆర్థిక సంఘం సిఫార్సులతో రూ.5,380 కోట్లు, 15వ ఆర్థిక సంఘం సిఫార్సులతో రూ.7200కోట్లు కేంద్రం అందించింది. మున్సిపాలిటీలకు 14వ ఆర్థిక సంఘం కింద రూ.3,389కోట్లు, 15వ ఆర్థిక సంఘం సిఫారసుతో రూ. 3,682కోట్లు అందించింది. అలాగే స్వచ్ఛమైన తాగునీరు, పారిశుద్ధ్యం కోసం రూ.2,880కోట్లు ప్రాథమిక అన్ టైడ్ గ్రాంట్ నిధులతోపాటు మరో రూ.4,320కోట్లు టైడ్ గ్రాంట్ నిధులను కేంద్రం మంజూరు చేసింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను సర్పంచులకు తెలియకుండానే డూప్లికేట్ డిజిటల్ కీతో తీసుకుంటుందని ఆ పార్టీకే చెందిన పలువురు సర్పంచులు వాపోతున్నారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధికి రూ.3,672 కోట్లు మంజూరు చేయగా అందులో రూ.1,726 కోట్లు ఇప్పటికే ఖర్చు చేసి రోడ్లు నిర్మించింది. గిరిజనుల అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా కేంద్రం ఎస్టీ సబ్‌ప్లాన్‌కు రూ.7,044 కోట్లు, తెలంగాణలోని మైనారిటీల జీవన ప్రమాణాల మెరుగుకు పీఎం జనవికాస్ యోజన కింద కేంద్రం రూ.1151.36 కోట్ల నిధులు మంజూరు చేసింది.

# దళితుల భూములు పెత్తందార్లకు కట్టబెట్టడానికే అసైన్డ్ చట్ట సవరణ


అసైన్డ్ చట్టం ప్రకారంగా తిరిగి మా భూములు మాకు కావాలని చాలా చోట్ల పేదలు తిరగబడుతున్నారు. తిరిగి భూములు స్వాధీనం చేసుకోవడానికి ఉద్యమిస్తున్నారు. అంతిమంగా కోర్టులను ఆశ్రయిస్తున్నారు. అనివార్యంగా అక్రమంగా అనుభవిస్తున్న వారు తిరిగి ఆ భూములను ఇవ్వక తప్పడం లేదు. అక్రమంగా ఆర్జిస్తున్న భూస్వాములు తిరిగి పేదలకు ఇవ్వకుండా ఉండడానికి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చారు. ఈ ఒత్తిడికి తలొగ్గి అసైన్డ్ చట్టం పీక నొక్కడానికే రాష్ట్ర క్యాబినెట్ చట్ట సవరణకు అంగీకరించింది. ఆమె పేరు నాగలక్ష్మి. అనంతపురం జిల్లా ముకుందాపురం గ్రామం దళిత మహిళ. 1987లో ప్రభుత్వం 5 ఎకరాల భూమి ఇచ్చింది. ఆమె భర్త అదే గ్రామంలోని ఒక భూస్వామి దగ్గర పాలేరుగా పని చేసేవాడు. ఆ సందర్భంగా కొంత అప్పు చేశాడు. అప్పు తీర్చనందుకు ఆ భూమిని భూస్వామి స్వాధీనం చేసుకున్నాడు. అప్పు తీర్చారు, కాని నేటికీ ఆ భూమిని నాగలక్ష్మికి అప్పజెప్పకుండా ఆ భూస్వామే అనుభవిస్తున్నాడు. ఇప్పుడు రాష్ట్ర క్యాబినెట్ దళితులను రైతులుగా మారుస్తామంటూ అసైన్డ్ చట్ట సవరణకు అనుమతించింది. దీనిప్రకారం పైన చెప్పుకున్న భూమికి యాజమాన్య హక్కు ఎవరికి కల్పిస్తారో ప్రభుత్వమే చెప్పాలి. పేదలకు భూ పంపిణీ కోసం అసైన్డ్ భూములపై అధ్యయనం చేయడానికి రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు నాయకత్వంలో 13 మంది ఎమ్మెల్యేలతో 2022 అక్టోబర్‌లో కమిటీని నియమించింది ప్రభుత్వం. ఈ కమిటీ తమిళనాడు, కర్ణాటకలో అధ్యయనం చేసి 10 నెలల అనంతరం నివేదిక ఇచ్చింది. ఈ నివేదికను ఇప్పటికీ బహిరంగ పరచలేదు. 1954 నుండి 2002 మధ్య అసైన్డ్ భూములు పొందిన దళితులు, పేదలకు పూర్తి యాజమాన్యపు హక్కులు కల్పిస్తామని ఈ నెల 12వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది. ఈ భూమిని ఎవరికైనా అమ్ముకోవచ్చు, ఎవరైనా కొనుక్కోవచ్చన్న చట్ట సవరణకు క్యాబినెట్ ఆమోదించింది. ఈ నిర్ణయం వల్ల 15 లక్షల 21 వేల కుటుంబాల వారు పేదరికం నుండి బైటపడి సంపన్నులుగా మారతారని పాలక వర్గాలు ఊదర కొడుతున్నాయి. ఈ చట్ట సవరణ వల్ల ఎవరికి లాభం? ఎవరికి నష్టం? ఒకసారి పరిశీలిద్దాం. స్వాతంత్ర్యానంతరం ఉమ్మడి రాష్ట్రంలో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఉద్యమ పోరాటాల ఫలితంగా సుమారు 58 లక్షల ఎకరాల భూమిని ప్రభుత్వం పేదలకు అసైన్ (ఇచ్చింది) చేసింది. ఈ భూమిలో కొంత పెత్తందార్లు, పలుకుబడి కల్గినవారు దౌర్జన్యంగా పేదల నుండి లాగేసుకోసాగారు. ఈ దుర్మార్గాన్ని అరికట్టడానికి ఈ భూమిని తిరిగి పేదలకు చెందేలా 1977లో ఆనాడు సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న ఎస్.ఆర్.శంకరన్ ప్రభుత్వాన్ని ఒప్పించి పిఓటి యాక్ట్ 9/77 అసైన్డ్ చట్టం తెచ్చారు. ఈ చట్టం ప్రకారం భూమి లేని పేదలు రెండున్నర ఎకరాల మాగాణీ, 5 ఎకరాల మెట్ట పొందవచ్చు. మించి ఉన్నవారు అసైన్డ్ భూములు పొందడానికి అనర్హులు. అసైన్డ్ భూములను పొందిన వారు, వారి వారసులు అనుభవించాలి కాని అమ్మకాలు, కొనుగోలు చేయరాదు. ఎవరైనా బలవంతంగా, దౌర్జన్యంగా అసైన్డ్ భూములను కొనుగోలు చేసినా, అన్యాక్రాంతం చేసినా అసైన్డ్ చట్టం సెక్షన్ 6 ప్రకారం శిక్షార్హులు. తిరిగి మా భూమి మాకు కావాలని భూమిని కోల్పోయిన వారు గాని, వారి వారసులు గాని ప్రభుత్వాన్ని కోరితే తిరిగి అప్పగించాలి. అలా చేయకపోతే చట్టరీత్య శిక్షార్హులు. చివరికి కోర్టుల ద్వారా పేదలు తిరిగి ఆ భూమిని పొందవచ్చు. ఈ భూములు సెక్షన్ 5 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయకూడదు. ఒక్క మాటలో చెప్పాలంటే అసైన్డ్ చట్టం పేదల భూములకు కవచ కుండలం లాంటిది. ఇంతటి ప్రాధాన్యత కల్గిన చట్టాన్ని మరింత బలోపేతం చేసి అమలు చేయాల్సింది పోయి పాలక వర్గాలు భూస్వాముల ఒత్తిడికి తలొగ్గి పేదలకు తీవ్రమైన ద్రోహం చేస్తున్నాయి. అసైన్డ్ చట్టం ఇంత పకడ్బందీగా ఉన్నప్పటికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 25 లక్షల ఎకరాలు అన్యాక్రాంతం అయినట్లు 2006లో కోనేరు రంగారావు భూ కమిటీ నివేదిక ఇచ్చింది. ఈ భూములను వారికి తిరిగి ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరింది. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర రెడ్డి 2006 మార్చిలో జరిగిన అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతూ తన తండ్రి రాజారెడ్డి తెలిసో, తెలియకో 300 ఎకరాలు అసైన్డ్ భూములు పొందారని, తక్షణమే ఈ భూములను తిరిగి ఆ పేదలకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు ఆనాడు ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడు కూడా నెల్లూరు జిల్లా బాలాయిపాలెం మండలంలో సుమారు 500 ఎకరాలు బినామీ పేర్లతో అనుభవిస్తున్నారని ఇలాంటి అన్యాక్రాంతమైన భూములను గుర్తించి 6 నెలల లోపు తిరిగి కోల్పోయిన పేదలకు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ అమలు కాలేదు. 1954 నుండి 2002 మధ్య కాలంలో అసైన్డ్ భూములు పొందిన పేదలకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తామని తాజాగా మంత్రి వర్గం నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రకారం అసైన్డ్ భూములు పొందిన లబ్ధిదార్ల కంటే అక్రమంగా, దౌర్జన్యంగా పొందిన భూస్వాములకే ప్రయోజనం జరుగుతుంది. ప్రస్తుతం ఉమ్మడిగా ఉన్న 13 జిల్లాల్లో 15,21,160 కుటుంబాలకు చెందిన 27,41,697 ఎకరాలకు యాజమాన్యపు హక్కులు కల్పిస్తామని ప్రభుత్వం చెబుతున్నది. మరోపక్క ఆనాడు ప్రభుత్వం నియమించిన కోనేరు రంగారావు భూ కమిటీ లక్షలాది ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయని చెప్పింది. నేడు అనేక జిల్లా అధికారులు కూడా అన్యాక్రాంతమైనట్లు ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చినట్లు తెలుస్తుంది. మరి యాజమాన్యపు హక్కులను భూమి పొందిన నిజమైన పేదలకు కల్పిస్తారా? లేదా దౌర్జన్యంగా అనుభవిస్తున్న భూస్వాములకు హక్కులు కల్పిస్తారా? ప్రభుత్వం చెప్పాలి. భూమి వివరాలను బహిరంగ పర్చవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో అనేక జిల్లాల్లో డెల్టా, పారిశ్రామిక, నేషనల్ హైవే, ఎస్ఇజెడ్, సముద్రతీర ప్రాంతంలో పేదల నుండి బలవంతంగానూ, పావలో పాతికో ఇచ్చి సారావంతమైన, విలువైన భూములను... భూస్వాములు, రాజకీయంగా పలుకుబడి కల్గినవారు సొంతం చేసుకొని...చేపలు, రొయ్యల చెరువులు, ఫామ్‌హౌస్‌లు కట్టుకొని అనుభవిస్తున్నారు. అసైన్డ్ చట్టం ప్రకారంగా తిరిగి మా భూములు మాకు కావాలని చాలా చోట్ల పేదలు తిరగబడుతున్నారు. తిరిగి భూములు స్వాధీనం చేసుకోవడానికి ఉద్యమిస్తున్నారు. అంతిమంగా కోర్టులను ఆశ్రయిస్తున్నారు. అనివార్యంగా అక్రమంగా అనుభవిస్తున్న వారు తిరిగి ఆ భూములను ఇవ్వక తప్పడం లేదు. అక్రమంగా ఆర్జిస్తున్న భూస్వాములు తిరిగి పేదలకు ఇవ్వకుండా ఉండడానికి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చారు. ఈ ఒత్తిడికి తలొగ్గి అసైన్డ్ చట్టం పీక నొక్కడానికే రాష్ట్ర క్యాబినెట్ చట్ట సవరణకు అంగీకరించింది. ఉదాహరణకు ఏలూరు జిల్లా దోసపాడు, అనంతపురం జిల్లా ముకుందాపురం, కృష్ణా జిల్లా ఇలపర్రు, కడప జిల్లా కాశినాయనా గ్రామాలకు చెందిన అసైన్డ్ భూములను విజయవాడ, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు మొదలగు ప్రాంతాలకు చెందిన భూస్వాములు వందలాది ఎకరాలు అక్రమంగా అనుభవిస్తున్నారు. మరి ఈ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని తిరిగి ఆ పేదలకు ఇచ్చి యాజమాన్యపు హక్కులు కల్పిస్తుందా? బినామీ పేర్లతో అనుభవిస్తున్న ఆ భూస్వాములకే కట్టబెడతారా? వాన్‌పిక్ కు ఇచ్చిన 13 వేల ఎకరాల అసైన్డ్ భూములను, అమరావతిలో అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు అక్రమంగా అనుభవిస్తున్న 2 వేల ఎకరాల అసైన్డ్ భూములు తిరిగి పేదలకు ఇస్తారా? లేదా వారికే కట్టబెడతారా? అనేది ప్రశ్నార్థకం. కాని 2006లో నాటి ప్రభుత్వం ఏ రకంగా అయితే భూములను ఆక్రమించుకున్న పెద్దలకే అసైన్డ్ చట్టాన్ని సవరించిమరీ కట్టబెట్టిందో ప్రస్తుతం జరిగేది కూడా అంతే. ప్రభుత్వం చెప్తున్న మాటలు నమ్మి మా భూములకు హక్కులు రావడంతో మేము అమ్ముకోవచ్చు. కోటీశ్వరులు కావచ్చు అని నమ్మేవారు ఉన్నారు. ఇది పచ్చి దగా, మోసం. ఎందుకంటే అసైన్డ్ చట్టం అమలులో ఉండగానే పెత్తందార్లు పేదల భూములను అనుభవిస్తున్నారు. భూములు కోల్పోయిన దళితులు, చైతన్య వంతమైన వారి వారసులు ఈ చట్టం ఉంది కాబట్టే పోరాడి తిరిగి సాధించుకుంటున్నారు, భూములను రక్షించుకుంటున్నారు. రేపు ఈ చట్ట సవరణ అమలులోకి వస్తే ఈ రాష్ట్రంలో ఒక్క దళితుడి చేతిలో చారెడు భూమి కూడా మిగలదు. కాబట్టి మన రాష్ట్రంలో కోనేరు రంగారావు భూ కమిటి ఇచ్చిన నివేదిక ఆధారంగా, ప్రభుత్వ లెక్కలు, వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు చెబుతున్న లెక్కల ప్రకారం సుమారు 15 లక్షల ఎకరాలు అన్యాక్రాంతమైనట్లు తెలుస్తుంది. ముందు ఈ వివరాలను బయట పెట్టాలి. చట్టానికి విరుద్ధంగా రెండున్నర ఎకరాల మాగాణీ, 5 ఎకరాలకు పైగా మెట్ట భూమిని అక్రమంగా అనుభవిస్తున్న వారి నుండి తిరిగి తీసుకోవాలి. ఒక వేళ అసైన్డ్ భూమి పొందిన దళితులు, బలహీన వర్గాలకు చెందిన పేదలు తమ అవసరాల కోసం అమ్ముకుంటే అటువంటి భూమిని ప్రభుత్వమే భూ కొనుగోలు పథకం కింద కొని అదే గ్రామంలో భూమి లేని పేదలకు పంచాలి. ఇది చెయ్యకుండా కూలీలను రైతులుగా మారుస్తానని చెప్పి తడి గుడ్డతో గొంతు కోసినట్లు చట్టాన్ని సవరించి అక్రమంగా అనుభవిస్తున్న వారికి యాజమాన్యపు హక్కులు కల్పించడం దళిత, బలహీన వర్గాల కుటుంబాలకు తీవ్రమైన ద్రోహం చేయడమే. కాబట్టి ప్రభుత్వం చెబుతున్న అసైన్డ్ చట్ట సవరణ వల్ల ఆక్రమణదారులకే ఎక్కువ మేలు జరిగి పేదలకు తీవ్రమైన అన్యాయం జరిగే అవకాశం కనిపిస్తుంది. ప్రభుత్వం ఈ సవరణలను ఉపసంహరించక పోతే పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాల్సి వస్తుంది.



# అణువణువూ భంగపడ్డ భరతావని గౌరవం

**ఈనంఘటన నన్ను చిత్రవధ చేసింది. కన్నీరు కారుస్తూ రాసిన కవిత. ఎవరికి వినిపిస్తుందో, ఎందరిని కదిలిస్తుందో!**

ఆధిపత్యం కోసం అర్రులు చాస్తూ
అమ్మను అంగడి సరుకును చేసిన అధికార
మదాంధులు
మణిపూర్ మెయిటీ మతోన్మాదులు.
మైదానాలు మింగింది చాలక
కొండలను కొరుక్కు తినాలనే దుర్బుద్ధి –
దౌర్జన్యాలకు తెగబడితే,
చోద్యం చూస్తుంది రాజ్యం.
అసహాయులైన .
అబలల మీద అపరబలప్రదర్శన చేస్తే
మగతనమౌతుందనుకున్న మూరు?లు
మణిపూర్ మెయిటీ మతోన్మాదులు.
అమ్మ ఎవరికైనా అమ్మ అన్న మాటమరిచి
అమ్మలపైనే అత్యాచారం చేసిన అధములు
భరతమాతకు సంకెళ్ళేసి బానిసగాచేసిన
బుద్ధి హీన బృందాలు.
ఆతల్లినీ చెల్లినీ చెరబట్టి నగ్నంగా
ఊరేగించినప్పుడు,
తాకరాని తావుల్లో తాకినప్పుడు
తమ తల్లీ చెల్లీ తలపునకురాని తుంటరి
తురంగ సంతులు
మణిపూర్ మెయిటీ మతోన్మాదులు.
గుడ్డలిప్పదీసి నిలబెడితే కనిపించేదదే
రాణికైనా దాసికైనా,
నీతల్లికైనా ఏతల్లికైనా, నీచెల్లికైనా
ఏచెల్లికైనా కడకు నీ పెళ్ళానికైనా.
(క్షమించండి) అగుపించేదదే.
అంగాంగం దోపిడైన ఆడబిడ్డ జీవితం.
అణువణువూ భంగపడ్డ భారతావని
గౌరవం.
గతంలోసామ్రాజ్య వాదులు చేసారన్న
అమానవీయ నిర్వాకం,
ప్రజాస్వామ్యంలో పునరావృతం.
అనాగరీకతకు నిలువెత్తు నిదర్శనం.
మణిపూర్ మెయిటీ మతోన్మాదం.
మాసాల తరబడి మారణహోమం
జరుగుతున్నా
మౌనం వీడని పాలకుల పైశాచికత్వం.
నిర్భయకు అభయమిస్తూ ఎగిసిన
గొంతులు
దిశకోసం దిశదిశనా వెలిగిన కొవ్వొత్తులు
కానరాని కారణం కులమేనా?
ఆదివాసుల ఆర్తనాదాలు పట్టించుకోని
ఆర్య అధికార గణం.
ఇతరదేశాల చట్టసభలు .
ఛీకొడితే తప్ప
మౌనం వీడదు
మనువాదపు పాలకవర్గం,
అధికారమిచ్చిన అంధత్వం.
ఎన్నాళ్ళుంటదీ పటాటోపం.
మహా మహా రాజ్యాలు, రవి అస్తమించని
సామ్రాజ్యాలు
కూలి కుప్పలైనాయని మరవొద్దు
తలలొంచుకున్నారని తలంచకు
తలతుంచేరోజు తొందర్లోనే ఉంది.
తెగబడి ఎదురుతిరిగితే తునాతున
కలైపోతావ్.
**మణిపూర్ సంఘటనకు నిరసనగా.**



**తాతపూడి రవీంద్రనాథ్ టాగోర్.**
**చైర్మన్ మానస ఫౌండేషన్.**
**విశాఖపట్నం.**

## రైతన్నను జోష్.. ఊపందుకున్న వరినాట్లు



గోకవరం. జులై 22 ప్రజా పాలన: మండలంలో వర్షాలు కురవడంతో వరినాట్లు పనులతో రైతులు బిజీగా ఉన్నారు.. ఎక్కడ చూసిన వరినాట్లు ముమ్మరంగా వేస్తున్నారు.. చెరువుల కింద పొలాల్లో ఇప్పటికే కొన్ని చోట్ల వరినాట్లు వేసేసారు.. రైతులకు అవసరమైన ఎరువులను రైతు భరోసా కేంద్రాల వద్ద సిద్ధంగా ఉంచినట్లు అధికారులు చెప్పారు... గోకవరం మండల ప్రాంతంలో 12 వేల ఎకరాల్లో రైతులు వరిపంటను పండిస్తారు. ఈ సంవత్సరం ప్రారంభంలో వర్షాలు ఆలస్యం అయ్యాయి..నారుమళ్ళు వేయడానికి రైతులు ఇబ్బందులు పడ్డారు. మధ్యలో కొన్నిసార్లు వర్షాలు కురవడంతో నారుమళ్ళు వేసిన రైతులు, అందుబాటులో ఉన్న నీటి వనరులతో ఆకుమడులను సిద్ధం చేశారు. ఇంతలో తుఫాన్ రావడం, జోరుగా వర్షాలు కురవడంతో అన్నదాతలు వ్యవసాయ పనులు వెంటనే ప్రారంభించారు. ప్రస్తుతం పొలాల్లో భారీగా నీరు చేరడంతో కొంతమంది రైతులు దమ్ములు చేయిస్తున్నారు. నారుమళు అందుబాటులో ఉన్న రైతులు వరి ఊడ్పులు ప్రారంభించారు.. వాతావరణం బాగుందని, నాట్లు వేయడానికి అనుకూలంగా ఉన్నట్లు రైతులు చెపుతున్నారు. అయితే భారీ వర్షాలు కురిస్తే కొత్తగా వేసిన నాట్లు కొట్టుకుపోయే పరిస్థితి ఉంటుందని రైతులు తెలిపారు. రైతులకు అవసరం అయిన వివిధ రకాల ఎరువులు సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

## మద్యం తాగి ఆటోలు డ్రైవింగ్ చేసినా, రూల్స్ పాటించని ఆటోల డ్రైవర్ల పై కఠిన చర్యలు తప్పవు



పల్నాడు జిల్లా నరసరావుపేట జూలై 22 ప్రజా పాలన ప్రతినిధి.:మద్యం తాగి ఆటో నడిపిన రూల్స్ పాటించకుండా డ్రైవర్ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నరసరావుపేట ట్రాఫిక్ సిఐ రాంబాబు ఆటో డ్రైవర్ల ను హెచ్చరించారు. శనివారం సాయంత్రం నరసరావుపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పట్టణంలో ఉన్న ఆటో డ్రైవర్లు అందరినీ పోలీస్ స్టేషన్ లో నరసరావుపేట ట్రాఫిక్ సీఐ యం.రాంబాబు ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ రాంబాబు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఆగి పోవాలని,ఆటో ల కు నంబర్ ప్లేట్ లు ఉండాలి, యూనిఫామ్ ధరించాలి, వన్ వే నిభందనలు పాటించాల ని అన్నారు.,ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని ,ఆటో లో డ్రైవర్ ప్రక్కన ఎవరిని కూర్చో పెట్టకూడదని తెలిపారు. మద్యం సేవించి ఆటోలు డ్రైవింగ్ చేయకూడదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రూల్స్ పాటించి ఎక్కడా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత బహుజన రిసోర్స్ వారి ఆధ్వర్యంలో బుడగ జంగాల కాలనీవాసులకు అవగాహన కార్యక్రమం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 22 (ప్రజా పాలన ప్రతి నిధి.): దళిత బహుజన రిసోర్స్ సెంటర్ వారు నరసరావుపేట మండలం యల్లమంద గ్రామంలోనీ బుడగ జంగాల కాలనీ వాసులకు ఆరోగ్యము,పరిశుభ్రత అంశాల పై అవగాహన కార్యక్రమనీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం కోటమ్మ, ఆషా వర్కర్ కోటేశ్వరమ్మ,అంగన్వాడీ కార్యకర్త విమలాదేవి, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సిటీ కోఆర్డినేటర్ వేణు పాల్గొన్నారు,కార్యక్రమనీ ఉద్దేశిస్తూ ఏ.ఎన్.ఎం కోటమ్మ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాల పై అవగాహన కలగచేస్తూ,అత్యవసర సేవలకు 108, హెల్త్ చెకప్ కు 104, గర్భిణీలు, బాలింతలు మరియు హై రిస్క్ ఎనిమిక్ పేషెంట్స్ కు 102, మానసిక ఆరోగ్యం కొరకు 14416 వంటి సేవలు రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయని తెలియజేశారు,ఆషా వర్కర్ కోటేశ్వరమ్మ వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు,అంగన్వాడి కార్యకర్త విమలాదేవి ప్రభుత్వం అందించే పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలన్నారు,పిల్లలు బడికి వచ్చే ముందు మరియు వెళ్ళిన తర్వాత వారు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని తల్లిదండ్రులను కోరారు,చివరిగా సిటీ కోఆర్డినేటర్ వేణు కార్యక్రమంలో చెప్పిన సూచనలను పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు,వేస్ట్ పికింగ్ పనిచేసేవారు తప్పక రక్షణ పరికరాలు ధరించాలని కోరుతూ కార్యక్రమాన్ని ముగించారు.

# జాతీయ రోజ్ గార్ మేళానుద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

**వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో కొత్తగా ఎంపికైన వారికి 70,000కు పైగా నియామక పత్రాల పంపిణీ**

**"ప్రభుత్వం రిక్రూట్ చేసుకోవడానికి ఇంతకంటే మంచి సమయం మరొకటి ఉండదు "**

**"మీ నుండి ఒక చిన్న ప్రయత్నం మరొకరి జీవితంలో పెద్ద మార్పును సృష్టించగలదు"**

**"ఈనాడు బ్యాంకింగ్ రంగం బలంగా ఉన్న దేశాలలో భారత్ కూడా ఒకటి"**

**"నష్టాలకు, ఎన్ పి ఎ లకు పేరొందిన బ్యాంకులు ఇప్పుడు తమ రికార్డు లాభాల పై మాట్లాడుతున్నాయి"**

**"బ్యాంకింగ్ రంగ ప్రజలు నన్ను గాని, నా దార్శనికత ను గానీ ఎప్పుడూ నిరాశపరచలేదు"**




ఢిల్లీ: సమిష్టి కృషితో భారత్ నుంచి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించవచ్చు ఇందులో దేశంలోని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పాత్ర ఎంతో ఉంది"ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాతీయ రోజ్ గార్ మేళాను ఉద్దేశించి ప్రసంగించారు. వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలలో కొత్తగా ఎంపికైన వారికి 70,000 కి పైగా నియామక పత్రాలను (అపాయింట్మెంట్ లెటర్స్) ను పంపిణీ చేశారు. రెవెన్యూ, ఫైనాన్షియల్ సర్వీసెస్, తపాలా శాఖ, పాఠశాల విద్య, ఉన్నత విద్య, రక్షణ, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, జలవనరులు, పర్సనల్ అండ్ ట్రైనింగ్, హోం మంత్రిత్వ శాఖ సహా వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలలో వివిధ ఉద్యోగాలకు దేశమంతటి నుంచి వీరు ఎంపికయ్యారు.ప్రధాని ప్రసంగం సందర్భంగా దేశవ్యాప్తంగా 44 ప్రాంతాలు మేళాతో అనుసంధానమయ్యాయి. ప్రధాన మంత్రి మేళానుద్దేశించి ప్రసంగిస్తూ, కొత్తగా ఉద్యోగాలలో చేరబోతున్న యువతకు మాత్రమే నేడు చిరస్మరణీయ రోజు కాదని, 1947లో తొలిసారిగా ప్రస్తుత రూపం లో తిరంగా ను రాజ్యాంగ సభ ఆమోదించిన రోజు కావడంతో ఇది దేశానికి కూడా చారిత్రాత్మకమైన రోజు అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ ముఖ్యమైన రోజున కొత్తగా నియమితులైన వారికి ప్రభుత్వ సర్వీసులకు అపాయింట్ మెంట్ లెటర్ అందుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమని, వారంతా దేశం పేరును ముందుకు తీసుకెళ్లాలని ప్రధానమంత్రి పిలుపు ఇచ్చారు. భారతదేశం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్న సమయంలో వికసిత భారత్ లక్ష్యానికి దోహదపడే అవకాశం కొత్తగా నియమితులైన వారికి వారి శ్రమ, అంకితభావం ఫలితంగానే లభించిందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా రిక్రూట్ అయిన వారికి, చేసుకున్న వారికి, వారి కుటుంబ సభ్యులకు ప్రధాన మంత్రి అభినందనలు తెలిపారు.ఆజాదీ కా అమృత్ కాల్ లో భారతదేశాన్ని 'వికసిత్ భారత్'గా మార్చాలని ప్రతి పౌరుడు సంకల్పం తీసుకున్నారని ప్రధాని అన్నారు. రాబోయే 25 సంవత్సరాలు కొత్త ఉద్యోగులకు, దేశానికి చాలా కీలకమని ఆయన నొక్కిచెప్పారు, ఎందుకంటే ఇటీవలి సంవత్సరాలలో ప్రపంచ దేశాలకు భారతదేశం పట్ల పెరిగిన విశ్వాసం, ప్రాముఖ్యత, ఆకర్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.ప్రపంచంలో 10వ స్థానం నుంచి 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు. చాలా మంది ఆర్థిక నిపుణులు చెబుతున్నట్లుగా భారత్ ప్రపంచంలోని టాప్ త్రీ ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా మారబోతోందని ఆయన పునరుద్ఘాటించారు. ప్రపంచంలో టాప్ త్రీ ఆర్థిక వ్యవస్థ గా ఎదగడం భారత్ కు ఒక గొప్ప విజయం అవుతుందని ప్రధాన మంత్రి అన్నారు. ఇది అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలను పెంచుతుందని, సామాన్య ప్రజల ఆదాయాన్ని కూడా పెంచుతుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. అమృత్ కాల్ లో దేశానికి సేవ చేసే సువర్ణావకాశం కొత్త అధికారులకు లభించిందని, ప్రభుత్వం రిక్రూట్ చేసుకోవడానికి ఇంతకంటే మంచి సమయం మరొకటి ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. దేశ ప్రజలకు సేవ చేయడం, వారి సమస్యలను పరిష్కరించి జీవన సౌలభ్యాన్ని పెంపొందించడం, వికసిత భారత్ లక్ష్యాలకు అనుగుణంగా తమను తాము అనుసంధానం చేసుకోవడం వారి ప్రాధాన్యాంశాలుగా ఉండాలని ఆయన సూచించారు. "మీ నుండి ఒక చిన్న ప్రయత్నం మరొకరి జీవితంలో ఒక పెద్ద మార్పును సృష్టించగలదు", అని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు, ఎందుకంటే ప్రజలు దేవుని రూపమని, వారికి సేవ చేయడం దేవుని సేవతో సమానమని అన్నారు. నూతన ఉద్యోగులు ఇతరులకు సేవ చేయాలనే నమ్మకంతో పనిచేయాలని, తద్వారా గొప్ప సంతృప్తిని పొందాలని ఆయన ఉద్ఘాటించారు.నేటి కార్యక్రమంలో నియామక పత్రాలు అందుకున్నవారిలో ఎక్కువ మంది ఉన్న బ్యాంకింగ్ రంగం గురించి ప్రస్తావిస్తూ, ఆర్థిక వ్యవస్థ విస్తరణలో బ్యాంకింగ్ రంగం పాత్రను ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. "నేడు, బ్యాంకింగ్ రంగం బలంగా ఉన్నట్టు పరిగణించబడుతున్న దేశాలలో భారతదేశం ఒకటి" అని శ్రీ మోదీ గత తొమ్మిదేళ్ల ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. గతంలో రాజకీయ స్వార్థం ఈ రంగంపై చూపిన దుష్ప్రభావాన్ని వివరించారు. గతంలో శక్తివంతుల ఫోన్ కాల్స్ ద్వారా రుణాలు మంజూరు చేసిన 'ఫోన్ బ్యాంకింగ్'ను ఆయన ప్రస్తావించారు. ఈ రుణాలు తిరిగి చెల్లించ బడలేదని తెలిపారు. ఈ కుంభకోణాలు దేశంలోని బ్యాంకింగ్ రంగం వెన్నుముకను విరిచాయని ఆయన అన్నారు. 2014 తర్వాత పరిస్థితిని చక్కదిద్దేందుకు తీసుకున్న చర్యలను వివరించారు.ప్రభుత్వ బ్యాంకుల నిర్వహణను బలోపేతం చేయడం, ప్రొఫెషనలిజానికి ప్రాధాన్యం ఇవ్వడం, చిన్న బ్యాంకులను పెద్ద బ్యాంకులుగా విలీనం చేయడం వంటి అంశాలను ప్రస్తావించారు. ఐదు లక్షల వరకు డిపాజిట్లకు ఇన్సూరెన్స్ చేయడం ద్వారా 99 శాతానికి పైగా డిపాజిట్లు సురక్షితంగా మారాయని, ఇది బ్యాంకింగ్ వ్యవస్థపై నమ్మకాన్ని పునరుద్ధరించిందని శ్రీ మోదీ అన్నారు. దివాలా కోడ్ వంటి చర్యల ద్వారా బ్యాంకులను నష్టాల నుంచి కాపాడినట్టు చెప్పారు. అంతేకాకుండా, ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టిన వారి ఆస్తులను జప్తు చేయడం ద్వారా వారిపై పట్టు బిగించినట్టు పేర్కొన్నారు. గతం లో నష్టాలకు, ఎన్ పి ఎ లకు పేరొందిన బ్యాంకులు ఇప్పుడు తమ రికార్డు లాభాల పై చర్చించుకుంటున్నాయని తెలిపారు. బ్యాంకింగ్ రంగంలోని ఉద్యోగుల కృషి గర్వకారణమని ప్రధాని అన్నారు. బ్యాంకింగ్ రంగంలో పని చేస్తున్నవారు తనను, తన దార్శనికతను ఎన్నడూ నిరాశపరచలేదని అన్నారు. 50 కోట్ల జన్ ధన్ ఖాతాలను తెరవడం ద్వారా జన్ ధన్ ఖాతా పథకాన్ని విజయవంతం చేయడంలో బ్యాంకింగ్ రంగం చేస్తున్న కృషిని ప్రధాన మంత్రి ప్రశంసించారు. మహమ్మారి సమయంలో కోట్లాది మంది మహిళల ఖాతాల్లోకి డబ్బు బదిలీ చేయడంలో ఇది చాలా సహాయ పడిందని అన్నారు.ఎమ్ ఎస్ ఎమ్ ఇ రంగం అభ్యున్నతికి చేస్తున్న ప్రయత్నాల గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఔత్సాహిక యువత కు పూచీకత్తు లేని రుణాలను అందించిన ముద్ర యోజన గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ పథకాన్ని విజయవంతం చేసిన బ్యాంకింగ్ రంగాన్ని ఆయన అభినందించారు. అదేవిధంగా ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణ మొత్తాన్ని రెట్టింపు చేసిన సందర్భం లోనూ, చిన్న పరిశ్రమలకు రక్షణ కల్పిస్తూ 1.5 కోట్ల ఉద్యోగాలను కాపాడేందుకు ఎంఎస్ఎంఇ రంగానికి రుణాలు అందించిన సందర్భం లోనూ బ్యాంకింగ్ రంగం ఎంతో సహకారం అందించిందని ఆయన అన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని విజయవంతం చేసినందుకు కూడా బ్యాంకు ఉద్యోగులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. స్వనిధి పథకం కింద 50 లక్షల మందికి పైగా వీధి వ్యాపారులకు సహాయం చేశారు. "బ్యాంకింగ్ ను పేదల సాధికారత సాధనంగా మార్చడానికి మీరు 'నియామక పత్రం' తో పాటు సంకల్ప్ పత్ర (రిజల్యూషన్ లెటర్) కూడా 'తీసుకుంటారని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను" అని ప్రధానమంత్రి అన్నారు.గడచిన ఐదేళ్లలో 13 కోట్ల మంది భారతీయులను దారిద్ర్య రేఖకు ఎగువకు తీసుకువచ్చినట్లు ఇటీవలి నీతి అయోగ్ నివేదిక గుర్తించిందని ప్రధాని చెప్పారు. ఇందులో ప్రభుత్వోద్యోగుల కృషిని గుర్తించి పక్కా ఇళ్లు, మరుగుదొడ్లు, విద్యుత్ కనెక్షన్ల పథకాలను ప్రస్తావించారు. "ఈ పథకాలు పేదలకు చేరడంతో వారిలో మనోధైర్యం కూడా పెరిగింది. భారతదేశం నుండి పేదరికాన్ని నిర్మూలించడానికి మనమందరం కలిసి ప్రయత్నాలను పెంచితే, భారతదేశం నుండి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించవచ్చనే వాస్తవానికి ఈ విజయం చిహ్నం. ఖచ్చితంగా, దేశంలోని ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఇందులో పెద్ద పాత్ర ఉంది" అని ప్రధాన మంత్రి తన పేర్కొన్నారు. దేశంలో పేదరికం తగ్గుముఖం పట్టిన మరో కోణాన్ని ప్రధాన మంత్రి ప్రస్తావించారు. ఇది కొత్త మధ్యతరగతి విస్తరణ, ఇది కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తోంది. పెరుగుతున్న డిమాండ్, కొత్త మధ్యతరగతి ఆకాంక్షలు తయారీ రంగాన్ని నడిపిస్తున్నాయి. భారత కర్మాగారాలు, పరిశ్రమల్లో ఉత్పత్తిని పెంచడం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేది దేశ యువతేనని ఆయన పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ ఎగుమతులు, 2023 మొదటి ఆరు నెలల్లో విక్రయించిన కార్ల సంఖ్య, ఎలక్ట్రిక్ వాహనాల రికార్డు అమ్మకాలు ఇలా భారతదేశం ప్రతిరోజూ కొత్త రికార్డులను సృష్టిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి కార్యకలాపాలన్నీ దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచుతున్నాయని అన్నారు."యావత్ ప్రపంచం భారతదేశ ప్రతిభపై ఒక కన్నేసి ఉంచుతోంది" అని ప్రధాన మంత్రి అన్నారు, ప్రపంచంలోని అనేక అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలలో అధిక సగటు వయస్సు కారణంగా శ్రామిక జనాభా క్షీణిస్తున్న సమస్యను ఆయన ప్రస్తావించారు. అందువల్ల ఇది భారతదేశ యువత కష్టపడి తమ నైపుణ్యాలను, సామర్థ్యాలను పెంపొందించుకోవాల్సిన సమయమని ప్రధాన మంత్రి అన్నారు. భారత దేశంలో ఐటీ నిపుణులు , డాక్టర్లు, నర్సులకు ఉన్న గొప్ప డిమాండ్ ను ప్రధానమంత్రి ప్రస్తావిస్తూ, భారత టాలెంట్ కు ఉన్న గౌరవం ప్రతి దేశంలోనూ, ప్రతి రంగంలోనూ నిరంతరం పెరుగుతోందని అన్నారు. గత తొమ్మిదేళ్లలో ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించిందని, పీఎం కౌశల్ వికాస్ యోజన కింద 1.5 కోట్ల మంది యువతకు శిక్షణ ఇచ్చామని ప్రధాని వివరించారు. 30 స్కిల్ ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లను ఏర్పాటు చేయడం ద్వారా యువతను అంతర్జాతీయ అవకాశాలకు సిద్ధం చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కొత్త మెడికల్ కాలేజీలు, ఐటీఐలు, ఐఐటీలు, టెక్నికల్ ఇన్ స్టిట్యూట్ ల నిర్మాణం గురించి ప్రస్తావిస్తూ, 2014 వరకు మన దేశంలో కేవలం 380 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయని, గత తొమ్మిదేళ్లలో ఈ సంఖ్య 700కు పైగా పెరిగిందని తెలిపారు. నర్సింగ్ కాలేజీల సంఖ్య గణనీయంగా పెరిగిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. "ప్రపంచ డిమాండ్ ను తీర్చే నైపుణ్యాలు భారతదేశ యువతకు లక్షలాది కొత్త అవకాశాలను సృష్టించబోతున్నాయి" అని శ్రీ మోదీ అన్నారు.ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగిస్తూ, ఉద్యోగాలకు నియమితులైన వారందరూ చాలా సానుకూల వాతావరణంలో ప్రభుత్వ సర్వీసులో చేరుతున్నారని, ఈ సానుకూల ఆలోచనను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఇప్పుడు వారి భుజస్కంధాలపై ఉందని అన్నారు. అభ్యసన, స్వీయ అభివృద్ధి ప్రక్రియను కొనసాగించాలని, ప్రభుత్వం రూపొందించిన ఆన్ లైన్ లెర్నింగ్ ప్లాట్ ఫామ్ ఐ జి ఒ టి కర్మయోగిని సద్వినియోగం చేసుకోవాలని ప్రధాన మంత్రి కోరారు.నేపథ్యం ఉపాధి కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్న ప్రధాని నిబద్ధతను నెరవేర్చే దిశగా రోజ్ గార్ మేళా ఒక ముందడుగు. ఉపాధి కల్పనను పెంపొందించడంలో, జాతీయాభివృద్ధిలో యువత సాధికారత, భాగస్వామ్యం కోసం అర్థవంతమైన అవకాశాలను కల్పించడంలో రోజ్ గార్ మేళా ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని భావిస్తున్నారు. కొత్తగా నియమితులైన వారికి ఐ జి ఒ టి కర్మయోగి పోర్టల్ లోని ఆన్ లైన్ మాడ్యూల్ కర్మయోగి ప్రారంభ్ ద్వారా శిక్షణ పొందే అవకాశం లభిస్తుంది, ఇక్కడ 400కు పైగా ఇ-లెర్నింగ్ కోర్సులను 'ఎక్కడైనా ఏదైనా పరికరం' లెర్నింగ్ ఫార్మాట్ కోసం అందుబాటులో ఉంచారు.

## పెట్రేగిపోతున్న కబ్జాదారులు

**చోద్యం చూస్తున్న అధికారులు**



గోకవరం జులై ప్రజా పాలన: గత కొంతకాలంగా గోకవరం మండల కేంద్రంలో మునుపెన్నడూ లేని విధంగా ప్రభుత్వ భూములు,చెరువులు, కాలువలు కబ్జాలకు గురవుతున్నాయి.ఈ కబ్జాలపై ఇదివరకే బహుజన పరిరక్షణ సమితి జిల్లా కలెక్టరు వారికి ఫిర్యాదులు చేశారు.కానీ కబ్జాలకు మాత్రం కళ్లెం పడటం లేదు.దీనిపై బహుజన పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ " కొన్ని నెలలుగా గ్రామంలోని చెరువులు,కాలువలు,ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని వీటిపై మేము అధికారులకు సాక్షాత్తు కలెక్టరు వారికి కూడా ఫిర్యాదులు చేశామని కానీ కబ్జాదారులపై చర్యలు తీసుకోవడం లేదని.అధికారుల ఉదాసీనతే కబ్జాలకు ఊతం ఇస్తుందని ఇటీవల ఊరకాలువ గట్లను ఆక్రమించి పెద్ద ఎత్తున నిర్మాణాలు చేస్తున్నారని,జూనియర్ కాలేజీ సమీపం లో ఊర కాలువ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా,మరియు కరెంటు ఆఫీసు వద్ద ఊర కాలువను కప్పెట్టేసి నిర్మాణాలు జరుపుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు మాత్రం శూన్యం.అధికారుల ఇలా ఉదాసీనంగా వ్యవహరిస్తే మేము ప్రజలతో కలిసి రోడ్డు ఎక్కవలసివస్తుందని,కాబట్టి అధికారులు తక్షణం స్పందించాలని కోరారు.కార్యక్రమంలో బహుజన పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటనను దేశ ప్రజలందరూ తీవ్రంగా ఖండించండి

## మారుతీ వరప్రసాద్ సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి



పల్నాడు జిల్లా నరసరావుపేట: జూలై 22 (ప్రజా పాలన ప్రతినిధి.): దేశంలోని మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న మారణకాండను వెంటనే నిలిపివేయాలని అచ్చట మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను హత్యలను ప్రజాస్వామ్యవాదులందరూ తీవ్రంగా ఖండించాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. శనివారం నాడు నరసరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ సమితి సమావేశంలో ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలో కొనసాగుతూ 2024 ఎన్నికల్లో తిరిగి అధికారమే ధ్యేయంగా దేశంలోని అనేక రాష్ట్రాల్లో మత కల్లోలాలు రేపుతోందని ఈశాన్య రాష్ట్రాల్లోని మణిపూర్ రాష్ట్రంలో బిజెపి అధికారంలో కొనసాగుతూ తెగల మధ్య వచ్చిన వైషమ్యాలను మతాలకు పులిమి ఒక మతానికి సంబంధించిన ప్రజలపై దాడులకు పురికొల్పుతు గత 70 రోజులుగా 160 మంది ఒకే మతానికి సంబంధించిన వారిని హతమార్చడం జరిగిందని అచట ప్రజల మధ్య అంతరాలను తొలగించవలసిన హెూం మంత్రి అమిత్ షా అచట పర్యటించి వచ్చిన వెంటనే మరింత మత వైషమ్యాలు చెలరేగి మారణకాండ కొనసాగుతోందని దీనికి నరేంద్ర మోడీ అమిత్ షాలు బాధ్యత వహించాలని ఆయన విమర్శించారు. మణిపూర్ ఘటనపై పార్లమెంటులో మాట్లాడమని ప్రతిపక్షాలు నిరసన తెలియజేసి అడుగుతుంటే నోరెత్తి మాట్లాడలేని ప్రధాని నరేంద్ర మోడీ ఆంతర్యం దేశ ప్రజలకు అర్థమవుతుందన్నారు. ఒక గిరిజన మహిళ రాష్ట్రపతిగా ఉన్న మన దేశంలో మహిళలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంటే దేశం లో ని మహిళాలోకం తలెత్తుకో లేని పరిస్థితుల్లో ఉందన్నారు. అందుకే మతోన్మాదం దేశానికి అత్యంత ప్రమాదకరమని వామ పక్షాలు అనేక దశాబ్దాలుగా ప్రజలకు తెలియజేస్తున్నాయని గుజరాత్ లాంటి ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, మణిపూర్ లాంటి ఘటనలు జరుగుతున్నాయని దేశానికి తండ్రి పాత్ర పోషించవలసిన కేంద్రం విషనాగు పాత్ర పోషిస్తుందని తీవ్రంగా నిరసన తెలిపారు. అత్యంత పాశవికంగా అమానవీయంగా మహిళలను నగ్నంగా ఊరేగినస్తూ వారిపై అత్యాచారం చేసి హత్యలు చేస్తున్న మానవ మృగాలను వెంటనే అరెస్టులు చేసి తీవ్రమైన శిక్షలు విధించాలని ఆయన డిమాండ్ చేశారు. మణిపూర్ లో రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించాలని కేంద్రాన్ని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ నరసరావుపేట సమితి సమావేశం లో ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సిపిఐ రాష్ట్ర సమితి ఆగస్టు 16వ తేదీ నుండి సెప్టెంబర్ ఆరో తేదీ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ మతోన్మాద అరాచక పాలన విధానాలపై ప్రజలను చైతన్య పరుస్తూ బస్సు యాత్ర చేపట్టిందని ఈ బస్సు యాత్ర ఆగస్టు 16న విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ వద్ద ప్రారంభమై మన పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణానికి ఆగస్టు 25వ తేదీ వస్తుందని పట్టణంలో ని ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్ షో చేపట్టి ఆర్డీవో కార్యాలయం వద్ద సభా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అనంతరం బస్సు యాత్ర వినుకొండకు బయలుదేరి వెళుతుందని వినుకొండలో అదేరోజు సాయంత్రం ఐదు గంటలకు గొప్ప బహిరంగ సభ జరుగుతుందని ఈ కార్యక్రమాలను పలనాడు జిల్లాలోని వామపక్షాలు సిపిఐ శ్రేణులు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రధానంగా ఈ యాత్ర కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ అనుసరిస్తున్న మతోన్మాద రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలపై విపరీతమైన ధరల భారాలు మోపుతున్న కేంద్ర విధానాలపై మన రాష్ట్రానికి కేంద్రం నుండి రావలసిన నిధులపై ప్రత్యేక హెూదాపై పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వ విధానంపై ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేట్ పరం చేస్తున్న కార్పొరేట్ కంపెనీలకు అంబానీ అదానిలకు కారు చౌకగా దేశ ప్రభుత్వ రంగాన్ని ఒప్పజెప్పే విధానాన్ని ప్రజలకు తెలియజేస్తూ చైతన్య పరుస్తూ జరుగుతున్న ఈ యాత్రను ప్రజలంతా జయప్రదం చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలన ప్రజలపై పన్నుల భారాలు ఆర్టీసీ చార్జీలు విపరీతంగా పెంచుట కరెంటు చార్జీలు ఇబ్బడి ముబ్బడిగా పెంచి పేద ప్రజలు అల్లాడిపోయే విధంగా ఇంటి పన్ను నీటి పన్ను చెత్త పన్ను విపరీతంగా పెంచి ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయి కుటుంబాలు జీవించలేని పరిస్థితుల్లో రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని పది లక్షల కోట్లు అప్పు చేసి అప్పుల ఆంధ్ర ప్రదేశ్ చేశారని అదేమని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే పోలీస్ కేసులు అక్రమంగా పెట్టి తప్పుడు కేసులు బనాయించి జైల్లో వేస్తున్నారని ముఖ్యమంత్రి స్థాయిలో ప్రతిపక్షాలపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నాడని శోచనీయమైన పరిస్థితుల్లో రాష్ట్ర పరిపాలన ఉన్నదన్నారు పల్నాడు జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 25న నరసరావుపేటకు వస్తున్న సిపిఐ బస్సు యాత్రను జయప్రదం చేయాలని నరసరావుపేట నియోజకవర్గ సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు ఆగస్టు 14న ఏఐటీయూసీ జిల్లా మహాసభలు వినుకొండలో జరుగుతున్నాయని ఆరోజు ఎఐటియుసి ఆధ్వర్యంలో ప్రదర్శన బహిరంగ సభలు వినుకొండలో జరుగుతాయని కార్మిక వర్గం ఆ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఆగస్టు 9న విజయవాడలో జరిగే కార్మిక మహా గర్జన విజయవంతం చేయాలని నియోజకవర్గంలోని శాఖలన్నీ సమావేశాలు పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన పట్టణ సిపిఐ కార్యదర్శి వైదన వెంకట్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ జిల్లా పార్టీలు ఇచ్చిన పిలుపులన్నింటినీ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో విజయవంతం చేస్తామని శాఖ సమావేశాలు పూర్తి చేస్తామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, చిన్న జాను సైదా జమ్ముల వెంకటేశ్వర్లు శ్యామల వెంకటేశ్వర్ రెడ్డి షేక్ గౌస్ శ్రీనివాసరెడ్డి వేముల సుబ్బయ్య కోయ శ్రీను సుబ్బారావు ఎన్ ఆనంద్ పాల్గొన్నారు.

**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)**
PUB/0818

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున వరుసగా CE/C-II/SC, CE/C-III/SC, CE/C-V/SC & CE/C/Plg. & Sy/SC కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్, ద.మ. రైల్వే, సికింద్రాబాద్ వారు ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.1 NIT No. PSS-01-CAO-C-SC-2023 తేది: 07-07-2023, **పని పేరు:** ద.మ. రైల్వేలో CE/C-II/SC అధికార పరిధిలో Dy.CPM/WC SP/SC యూనిట్‌లో వివిధ కన్‌స్ట్రక్షన్ సైట్స్/సెక్షన్ల వద్ద ప్రాజెక్ట్ సూపర్‌విజన్ సర్వీసెస్ (PSS) ఏర్పాటు చేయుట. **వివరాలు: అంచనా వ్యయం:** రూ. 1,27,41,837.92, **బయానా:** రూ. 2,13,700.00. **పూర్తిచేయు కాలం:** 18 (పద్దెనిమిది) నెలలు, **తెరుచు తేది:** 17-08-2023న 15.00 గంటలు.

క్ర.సం.2 NIT No. 32-CAO-C-SC-2023 తేది: 17-07-2023, **పని పేరు:** SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్-కాజీపేట-విజయవాడ సెక్షన్-ఖమ్మం మరియు పందిళ్ళపల్లి స్టేషన్ల మధ్య ట్రాఫిక్ కండిషన్లు క్రింద అవసరమైన స్థాయికి తగువిధంగా హార్డ్ రాక్ త్రవ్వుట ద్వారా RH గర్డర్ ఏర్పాటు ద్వారా Km 489/13-15 వద్ద LC No. 106 స్థానంలో సబ్-వే కొరకు సైజు 1x5.0mx4.0m ప్రీ కాస్ట్ ఆర్‌సిసి బాక్స్‌ల లాంచింగ్ వంటి LC No. 106 వద్ద RUB బ్యాలన్స్ పనులు మొదలగునవి. **వివరాలు: అంచనా వ్యయం:** రూ. 1,57,61,456.08, **బయానా:** రూ. 2,28,800.00. **పూర్తిచేయు కాలం:** 06 (ఆరు) నెలలు, **తెరుచు తేది:** 10-08-2023న 15.00 గంటలు.

క్ర.సం.3 NIT No. PMS-04-CAO-C-SC-2023 తేది: 20-07-2023, **పని పేరు:** SCR కన్‌స్ట్రక్షన్: దక్షిణ మధ్య రైల్వేలోని నాందేడ్ డివిజన్‌లో ఔరంగాబాద్ వద్ద రైల్వే స్టేషన్ మేజర్ అప్‌గ్రేడియేషన్ కొరకు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ కొరకు అథారిటీ ఇంజినీర్‌ను నియమించుట. **వివరాలు: అంచనా వ్యయం:** రూ. 3,14,71,430.00, **బయానా:** రూ. 3,07,400.00. **పూర్తిచేయు కాలం:** 30 (ముప్పై) నెలలు, **తెరుచు తేది:** 24-08-2023న 15.00 గంటలు.

క్ర.సం.4 NIT No. PMS-05-CAO-C-SC-2023 తేది: 20-07-2023, **పని పేరు:** దక్షిణ మధ్య రైల్వేలోని నాందేడ్ డివిజన్‌లో జల్నా వద్ద రైల్వే స్టేషన్ మేజర్ అప్‌గ్రేడియేషన్ కొరకు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ కొరకు అథారిటీ ఇంజినీర్‌ను నియమించుట. **వివరాలు: అంచనా వ్యయం:** రూ. 2,30,80,370.00, **బయానా:** రూ. 2,65,400.00. **పూర్తిచేయు కాలం:** 30 (ముప్పై) నెలలు, **తెరుచు తేది:** 24-08-2023న 15.00 గంటలు.

క్ర.సం.5 NIT No. GC-01-CAO-C-SC-2023 తేది: 20-07-2023, **పని పేరు:** ద.మ. రైల్వేలోని కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ కొరకు జనరల్ కన్సల్టెన్సీ సర్వీసెస్ (GC)ను నియమించుట. **వివరాలు: అంచనా వ్యయం:** రూ. 18,19,68,871.32, **బయానా:** రూ. 10,59,900.00. **పూర్తిచేయు కాలం:** 36 (ముప్పై ఆరు) నెలలు, **తెరుచు తేది:** 05-09-2023న 15.00 గంటలు.

క్ర.సం.6 NIT No. టెండరు ప్రకటన నం. EPC-06-CAO-C-SC-2023కి సవరణ నం. 2 &3 తేది: 29-06-2023 & 03-07-2023. కాగోరు బిడ్డరు(లు) సవరణ(లు)ను గమనించగలరు.

i) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ **https://ireps.gov.in** కు లాగిన్ కండి.

ii) టెండరు దాఖలు చేయు కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందస్తుగా పదిహేను రోజులలోగా టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి.

iii) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

**చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/కన్‌స్ట్రక్షన్/సికింద్రాబాద్**

**నం: B-SG-GS-06-2023-24**
**తేది: 21-07-2023**
PUB/0820

దిగువ పని కొరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు 14-08-2023న 15.30 గంటల వరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.1, **పని పేరు:** B-SG-GS-06-2023-24, తేది: 21-07-2023, దక్షిణ మధ్య రైల్వేలో విజయవాడ డివిజన్ తాడి-దువ్వాడ సెక్షన్‌లో ఆటోమ్యాటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్ ఏర్పాటు కొరకు సమగ్ర సిగ్నలింగ్ మరియు టెలికమ్యూనికేషన్ పనులు. **టెండరు విలువ:** రూ. 12,60,20,084.22/- **బయానా:** రూ.7,80,100/- **CTB:** రూ. లేదు, **పూర్తి చేయు కాలం:** 12 నెలలు.

**వివరణ: ముగింపు తేది మరియు సమయం:**
సమయం: 15.30గంటలు, తేది: 14-08-2023

1.ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/సవరణ గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ www.ireps.gov.in దర్శించవలసిందిగా కాగోరు టెండరుదారులు సూచించబడుచున్నారు.

A1141
డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికామ్ ఇంజినీర్/ గతి శక్తి/విజయవాడ

**తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి**

# కర్రలు తీసుకొని దాడులు చేసింది మీ ఇన్చార్జ్ అరవింద బాబు, రౌడీ షీటర్ చల్లా సుబ్బారావు

**పిన్నెల్లో...పిల్లో ... ఒక్కసారి మాచర్ల వెళ్లి చూడు బుద్ధ వెంకన్న. నీకు సవాల్ విసురుతున్న విజయవాడకి ఏ సెంటర్ కి రమ్మంటావో చెప్పు వస్తా...**
**అందరం ...బెదరం ...భయపడను ..**
**నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.**




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 22 (ప్రజా పాలన ప్రతినిధి.). :కొబ్బరి చిప్పల వ్యాపారం కాదు బుద్ధ వెంకన్న రాజకీయం విలేకరులతో మాట్లాడేటప్పుడు తెలుసు కొని మాట్లాడితే బాగుంటుంది నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మొన్న నరసరావుపేట లో జరిగిన ఘటన పోలీసులు లేకపోతే పరిస్థితి చాలా దారుణంగా ఉండేదని అన్నారు .ఎస్పీ ,డిఎస్పి, సీఐ, ఎస్ఐలపై పేర్లు పెట్టి మాట్లాడటం సరైన పద్ధతి కాదని అన్నారు. ఆరోజు జరిగిన గొడవ మీ ఇన్చార్జి కర్రలతో దాడి చేసింది వీడియోలో చూడలేదా, మీ తెలుగుదేశం పార్టీ నాయకులు రౌడీ షీటర్ చల్లా సుబ్బారావు అని మాట్లాడేది వినలేదా ముగ్గురు వచ్చి ప్రెస్ మీట్ పెట్టారు ఎవరు చూడలేదా వీడియోలు దాడులు చేసింది మీరు మీ పార్టీ వాళ్లు అనవసరంగా మాపై నిందలు వేయొద్దు అందరిపై కేసులు నమోదు చేస్తారు. జడ శ్రీనివాసరావు ఇంటిపై దాడి చేసింది కర్రలతో దాడి చేసింది మీ ఇన్చార్జి అరవింద బాబు కాదా తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది ఇది సరైన పద్ధతి కాదు మీరు ఎంతమంది వచ్చినా గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఒక్కడే వస్తాడు ఏ సమాధానం అయినా చెబుతాడు దేనికైనా రెడీ. తప్పుడు మాటలు మాట్లాడవద్దు. మొన్న జరిగిన నరసరావుపేట గొడవపై చంద్రబాబుకు దమ్ము ధైర్యం ఉంటే నిజనిర్ధారణ కమిటీ వేయండి చంద్రబాబుకు అర్థమవుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి సింగల్ గానే పోటీ చేస్తాడని మీలాగా ముగ్గురు కలిసి పోటీ చేయరని అన్నారు. పవన్ కళ్యాణ్ లేకపోతే చంద్రబాబుకు 175 సీట్లు అభ్యర్థి లేరని అన్నారు. రోజుకొక ఎమ్మెల్యే పై నిందలు వేయటం మాట్లాడటం సరైన పద్ధతి కాదని అన్నారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు 175 ఎకరాలు కబ్జా చేశాడని వార్త , పుట్టపర్తి ఎమ్మెల్యే 1500 కోట్లు దోచుకున్నాడని మరో వార్త ఇలా చెప్పటం విడ్డూరంగా ఉందని అన్నారు. నరసరావుపేట నియోజకవర్గం ప్రశాంతంగా ఉందని ఇలాంటి వాళ్లు వచ్చి గొడవలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నాడు. బెజవాడలో రౌడీలు మాట్లాడుకున్నట్లుగా మాట్లాడుకో వద్దు అని నీకు దమ్ము ధైర్యం ఉంటే మీ దగ్గరికి వస్తాను అని గాటుగా విమర్శించారు. మొన్న జరిగిన ఘటనలో నేను ఎక్కడైనా దాడి చేసినట్లు నిరూపించగలవా అని ఛాలెంజ్ విసిరారు. బుద్దా వెంకన్న, కొల్లు రవీంద్ర, పత్తిపాటి పుల్లారావుకు అరవింద్ బాబుకు మైండ్ బ్లాక్ అయ్యి ఏది బడితే అది మాట్లాడుతున్నారని ప్రజలు అబద్ధాలు నమ్మరని ప్రజలందరికీ నిజాలు తెలుసని ఎమ్మెల్యే గోపిటి శ్రీనివాస్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. పలనాడులో బాంబులు వేసుకుంటారు గాని రాళ్లు వేసుకోవటం ఏమిటి అని మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విమర్శించటం సరైన పద్ధతి కాదని పిన్నెల్లి ని పిల్లి అన్నావు ఒక్కసారి నువ్వు మాచర్ల పోతే పిల్లో పిన్నెల్లో తెలుస్తుంది అన్నారు.

# సెయింట్ ఆన్స్ కళాశాల కిరీటంలో మరో కలికితురాయి ఎన్.బి.ఏ.గుర్తింపు

## సెయింట్ ఆన్స్ కు మరో 3సంవత్సరాల వరకు పొడిగించిన యన్.బి.ఎ.గుర్తింపు

## దేశవ్యాప్తంగా సెయింట్ ఆన్స్ కళాశాలకు పెరిగిన కీర్తి ప్రతిష్టలు



చీరాల,జూలై 22, ప్రజాపాలన : ఆ కళాశాలలో విద్యార్థిగా చేరితే..,ఉన్నత ఉద్యోగస్తునిగా బయటికి రావటమే అనే గుర్తింపు..,మంచి పేరు న్న సెయింట్ ఆన్స్ కళాశాల కిరీటంలో మరో కలికితురాయి చేరి, సెయింట్ ఆన్స్ కళాశాల కీర్తి ప్రతిష్టలను దేశవ్యాప్తంగా చాటి చెప్పింది. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కు, నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిడేషన్ వారు, మరో మూడు విద్యా సంవత్సరాలకు గుర్తింపును పొడిగించినట్లు, కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు లు సంయుక్తంగా తెలియ జేశారు.ఈ సందర్భంగా వారు కళాశాల గురించి వివరిస్తూ, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాల 2001లో స్థాపించబడి, ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ వారి గుర్తింపు, జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటి, కాకినాడ వారి శాశ్వత గుర్తింపు పొందిందన్నారు.బి.టెక్ నందు సివిల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అం డ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫిషియల్ ఇంట లిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ విభాగాలు, యం.టెక్, యం.సి.ఎ.,యం.బి.ఎ విభాగాలతో, విద్యార్థులకు తక్కు వ ఫీజులతో, ఉన్నత ప్రమాణాలతో విద్యను అందజేస్తుందన్నారు. నేషనల్ బోర్డ్ అఫ్ అక్రిడిడేటేషన్ వారిచే 3 సార్లు గుర్తింపు, నాక్ వారిచే 2 సార్లు 'ఏ' గ్రేడ్ గుర్తింపు,యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ వారిచే 2(యఫ్), 12(బి) ద్వారా గుర్తింపు, అటానమస్ కళాశాలగా గుర్తింపు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ద్వారా 'ఏ' గ్రేడ్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ద్వారా శాశ్వత గుర్తింపు, టైమ్స్ ఆఫ్ ఇండియా, సి.ఇ.జి.ఆర్ సంస్థల సర్వే ద్వారా, భారతదేశంలోని, ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలలో ఒకటిగా గుర్తింపు పొందిందన్నారు. కళాశాలలో అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ లు, అందులో 1500 హైఎండ్ కంప్యూటర్లు, 200యం.బి.పి.యస్ ఇంటర్నెట్, 200మందికి పైగా అనుభవం కలిగిన అధ్యాపకులు, అందు లో మూడోవంతు మంది పి.హెచ్.డి అర్హత కలిగిన అధ్యాపకులు, ఎంటెక్ అర్హత కలిగిన అధ్యాపకుల ద్వారా, విద్యార్థులకు అత్యుత్తమ బోధ న ను అందజేస్తున్నామన్నారు. జె.యన్.టి.యు వారిచే బెస్ట్ ఫ్యాకల్టి, అవార్డు పొందిన అధ్యాపకులచే, విద్యార్థులకు విద్యాబోధనను అందజేస్తున్నామన్నారు. విద్యార్థులు జె.యన్.టి.యు.యానివర్సిటీ వారి అత్యధిక ఉత్తమ ర్యాంకులను సాధిస్తున్న విద్యాసంస్థగా, కాలేజ్ అత్యుత్తమ ర్యాంకులను, ఫలితాలను కైవసం చేసుకుందన్నారు.ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ వారిచే ప్రకటించబడిన, ప్రతిభా అవార్డులలో 38 మంది విద్యార్థినులకు, రు.2లక్షల చొప్పున స్కాలర్షిప్‌లను పొందిన విద్యాసంస్థ తమదేనని, సెంటర్ ఫర్ జి.యన్.యస్ ఇస్రో స్టడీస్ సెంటర్, కాలేజిలో 2016లో స్థాపించగా, సీమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ టెక్నికల్ స్కిల్ డెవలప్మెంట్ ఇనిస్టిట్యూ ట్ కూడా,కళాశాలలో 2016లో స్థాపించామన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ వారిచే, అత్యున్నత ప్రమాణాలతో, రు.2.5కోట్ల విలువ కలిగిన 6 ల్యాబో రేటరీ లను కళాశాలలో నెలకొల్పామన్నారు. 550 కంప్యూటర్లతో 160,160 కె.వి జనరేటర్తో టి.సి.యస్ వారి అయాన్ సెంటర్ కళాశాలలో, వివిధ ప్రభుత్వ పరీక్షలను ఆన్లైన్లో నిర్వహిస్తుందన్నారు. 300 మంది విద్యార్థులు, వివిధ కంపెనీలలో ఇంటర్షిప్ ద్వారా, స్కాలర్షిప్‌లను పొందు తున్నారని, ఇన్ఫోసిస్, విప్రో, ఐబియమ్ వంటి కంపెనీలు నిర్వహించే వివిధ కార్యక్రమాలలో, కళాశాల విద్యార్థులు పాలుపంచుకుంటున్నార న్నారు.నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎక్రిడిషన్ వారిచే, మరో మూడు విద్యా సంవత్సరాలకు, 2023-24 నుండి 2025 - 26 వరకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిడేషన్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాలకు గుర్తింపును పొడిగించిన ట్లు, కళాశాల ప్రధానోధ్యాపకులు డాక్టర్.మొయిద వేణుగోపాలరావు తెలియజేశారు. ఇటీవల నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిడేషన్, న్యూఢిల్లీ నుంచి విచ్చేసిన బృందం వారు కళాశాలను సందర్శించి, కళాశాలలోని మౌలిక వసతులు, ల్యాబోరేటరి సౌకర్యాలు, విద్యార్థులకు బోధనా విధానాలు ,విద్యార్థుల ఉత్తీర్ణత,ప్లేస్మెంట్స్, అధ్యాపకుల అర్హతలు, అనుభవము, పరిశోధనా సౌకర్యాలు, కంపెనీలతో యం.ఒ.యు.లు మొదలగు వాటిని పరిశీలించి, మరో 3 సంవత్సరాల వరకు, కళాశాల గుర్తింపును పొడిగించినట్లు తెలిపారు. ఈ గుర్తింపు కళాశాల కిరీటములో మరో కలికి తురాయి కానున్నదని, హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో, నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిడేషన్ వారి చే, సెయింట్ ఆన్స్ కళాశాలకు, మరో మూడు విద్యా సంవత్సరాలకు గుర్తింపు పొడిగించిన సందర్భంగా, కళాశాల సి.యస్.ఇ విభాగాధిపతులు డాక్టర్ హరిణి, ఇ.సి.ఇ విభాగాధిపతి డాక్టర్ కె. జగదీష్ బాబు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, కళాశాల యాజమాన్యానికి, హర్షధ్వానాలతో అభినందనలు తెలియజేశారు.

## తాడిపూడి ఎత్తిపోతల పథకం నుంచి నీటిని విడుదల చేసిన హోంమంత్రి తానేటి వనిత





ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలం తాడిపూడి రైతు సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, రైతుల అభివృద్ధికి వారి ఇంటిముంగిటనే సేవలు అందించేవిధంగా రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో పాటు ఎన్నో పథకాను అమలు చేస్తున్నామని రాష్ట్ర హోంమంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. తాళ్లపూడి మండలంలోని తాడిపూడి ఎత్తిపోతల పథకం నుండి ఈ ఖరీఫ్ సీజన్‌కు సాగునీటిని శనివారం తానేటి వనిత విడుదల చేశారు. ముందుగా తాడిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పంపు హౌస్ వద్ద హోంమంత్రి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ.. పంటలు బాగా పండి రైతులకు అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం నుండి ఈ సంవత్సరం లక్షా 57 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారని హోం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు,నాయకులు,అధికారులు,రైతులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మన్నెం సుజిత్ సంపత్ ఐపీఎస్‌కు ఎంపికైనందుకు పలువురి అభినందనలు

నందిగామ జూలై 22 ప్రజా పాలన ప్రతినిధి పట్టణవా సి రిటైర్ ఉ ద్యోగి మన్యం దాసు కుమారుడు సుజిత్ సంపత్ ఇటీవల రాసిన సివిల్స్ లో ఐపీఎస్ కు సెలెక్ట్ అయిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మొండితోక జ గన్మోహన్ రావు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ రిటైర్ ఉ ద్యో గుల సంఘ నాయకులు పిల్లి జయరాజు దత్తం చర్చి ఫాదర్ మరియ దాసు రమేష్ తదితరులు అభి నందనలు తెలిపారు

## ఎమ్మెల్యే మల్లాది విష్ణు చేతులమీదుగా రూ. 20 లక్షల అభివృద్ధి పనులకు భూమిపూజ



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో సెంట్రల్ నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 59వ డివిజన్ అజిత్ సింగ్ నగర్లో రూ. 20 లక్షల నిధులతో నూతన రహదారి నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ ఎండి షాహినా సుల్తానాతో కలిసి శనివారం ఆయన భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రజల నుంచి విజ్ఞాపనల మేరకు సింగ్ నగర్ ఫ్లైఓవర్ ఆరంభం నుంచి రైతు బజార్ – ఎమ్మార్వో కార్యాలయం వెనుక రోడ్డు మీదుగా రైల్వే ట్రాక్ వరకు బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో డివిజన్లో కనీసం సైడ్ కాలువలు నిర్మించిన పాపాన పోలేదని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు అనేక అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలను వెచ్చించినట్లు తెలిపారు. మరోవైపు అజిత్ సింగ్ నగర్లో ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. వాంబేకాలనీ నుంచి గుణదల, డిస్నీల్యాండ్ నుంచి గుణదల, హెచ్ బ్లాక్ నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు ఇలా మూడు మార్గాలను అభివృద్ధి పరిచే దిశగా ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. భూసేకరణతో నిమిత్తం లేకుండా వీలైనంత త్వరలో ఈ రహదారులను అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలున్నా అన్ని వేళలా తాను ప్రజలకు అందుబాటులో ఉంటానని మల్లాది విష్ణు భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఏఈ(ఇంజనీరింగ్) అరుణ్ కుమార్, నాయకులు హఫీజుల్లా, నందెపు సురేష్, కంభగళ్ల రాజు, దేవిరెడ్డి రమేష్ రెడ్డి, నేరెళ్ల శివ, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దీర్ఘ కాలిక , మొండి మానసిక సమస్యలకు ఇండ్లాస్ నందు అత్యాధునిక చికిత్స



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి జులై 22 : మందులు, కౌన్సిలింగ్ కు లొంగని దీర్ఘకాలిక మానసిక సమస్యలకు అధునాతన చికిత్స అందించేందుకు ఇండ్లాస్ న్యూరో మాడ్యులేషన్ క్లినిక్ ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ప్రముఖ మానసిక వైద్య నిపుణులు, ఇండ్లాస్ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ ఇండ్ల రామ సుబ్బారెడ్డి తెలిపారు. సూర్యారావు పేటలోని దేవి ఆయిల్ మిల్ రోడ్ నందు గల హాస్పిటల్లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్రెషన్, ఓసిడి వంటి మొండి వ్యాధులకు అత్యుత్తమ చికిత్స అందించనున్నట్లు తెలిపారు. అమెరికన్ ఎఫ్ డి ఎ అనుమతి పొందిన డెన్మార్కుకు చెందిన ' ఆర్ టి ఎం ఎస్ ' పరికరం తెలుగు రాష్ట్రాలలో మొదటి సారిగా ఇండ్లస్ క్లినిక్ నందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాధారణంగా మొండి మానసిక వ్యాధులకు షాక్ ట్రీట్మెంట్ ఇస్తారనే నానుడి వుందన్నారు. కానీ ఎటువంటి షాక్..,లేకుండా., మత్తు మందు అవసరం లేకుండా మాగ్నెటిక్ దేరఫీ ద్వారా చికిత్స అందించనున్నట్లు చెప్పారు. దక్షిణ భారత దేశంలో కేవలం రెండు,మూడు చోట్ల మాత్రమే వుందని అన్నారు. మానసిక వైద్యంలో ఒక విప్లవాత్మక వైద్యానికి ఇండ్లస శ్రీకారం చుట్టింది అన్నారు.నూతన క్లినిక్ ను ఆదివారం ఉదయం 10 గంటలకు వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి. కృష్ణ బాబు ప్రారంభిస్తారని తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె.హేమ చంద్రారెడ్డి, డాక్టర్ వై ఎస్ ఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాధికా రెడ్డి,సీనియర్ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ ఆర్.వేంకటేశ్వర రావు పాల్గొంటారని తెలిపారు. విలేకరుల సమావేశంలో ఇండ్లా స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విశాల్ ఇండ్ల, సి ఇ ఓ డాక్టర్ స్వప్న ఇండ్ల పాల్గొన్నారు.


## కీళ్ల సంరక్షణ కోసం ప్రత్యేకంగా.. ట్రస్ట్ జాయింట్ సెంటర్

**ట్రస్ట్ జాయింట్ సెంటర్ ఛైర్మన్ డాక్టర్ యు. వెంకట రమణ**



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి: ప్రపంచ స్థాయి సాంకేతిక సదుపాయాలతో, దేశ విదేశాల్లో సుశిక్షితులైన నిపుణుల ఆధ్వర్యంలో, కీళ్ల సంరక్షణకు ప్రత్యేక కేంద్రంగా 'ట్రస్ట్ జాయింట్ సెంటర్'ను స్థాపించినట్లు ప్రఖ్యాత ఆర్థోపెడిక్ సర్జన్, ట్రస్ట్ జాయింట్ సెంటర్ ఛైర్మన్ డాక్టర్ యు. వెంకట రమణ తెలిపారు. పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులోని ఇంద్రప్రస్థ హోటల్లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కీళ్ల సమగ్ర సంరక్షణ, దెబ్బతిన్న కీళ్ల పనితీరును పునరుద్ధరించే లక్ష్యంతో ట్రస్ట్ జాయింట్ సెంటర్ ఏర్పాటయిందని అన్నారు. అనుభవజ్ఞులైన సర్జన్ల బృందం, అధునాతన జాయింట్ సేవింగ్ కార్టిలేజ్‌తో పునరుత్పత్తి చికిత్సలు, రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్స్, కీళ్ల సమస్యలు, క్రీడా గాయాలకు నిరంతర సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. అమెరికా, జర్మనీ దేశాల్లో శిక్షణ పొందిన ఆర్థోస్కోపీ, రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ యు. భార్గవరామ్ మాట్లాడుతూ, జాయింట్ రీప్లేస్మెంట్ చికిత్సల కోసం ప్రపంచంలోనే ఏకైక ఫుల్లీ ఆటోమేటెడ్ రోబో అయిన 'క్యువిస్'ను తమ హాస్పిటల్ నందు అందుబాటులోకి తెచ్చామని అన్నారు. ట్రస్ట్ జాయింట్ సెంటర్లోని ఆర్థో రోబోటిక్ విభాగం ద్వారా ఒక గంట కంటే తక్కువ సమయంలోనే కీళ్ల సమస్యలకు చికిత్సలను పూర్తిచేయవచ్చని తెలిపారు. క్యువిస్ రోబోతో కచ్చితమైన కోత, పరిపూర్ణ అమరిక, తక్కువ నొప్పి, సహజసిద్ధమైనదిగా ఉండే జాయింట్ రీప్లేస్మెంట్ సాధ్యమవుతుందని, రోబోటిక్ చికిత్సతో అతి తక్కువ సమయంలోనే పేషేంట్ కోలుకోగలుగుతారని వివరించారు. ట్రస్ట్ జాయింట్ సెంటర్ నందు అందుబాటులో ఉన్న అంతర్జాతీయ స్థాయి చికిత్సలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ భార్గవరామ్ కోరారు. కాంప్లెక్స్ ట్రామా, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ సీహెచ్.ఎస్. నిశాంత్ మాట్లాడుతూ, ట్రస్ట్ జాయింట్ సెంటర్ ద్వారా నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ కీళ్ల పునరుద్ధరణ, కీళ్ల పునర్నిర్మాణం తదితర చికిత్సలను ఆధునిక విధానంలో అందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో క్రిటికల్ కేర్, అనస్థీషియా నిపుణులు డాక్టర్ ఎన్. పావన ఫణి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో సత్వర పరిష్కారం:సామినేని వెంక టకృష్ణ ప్రసాద్



జగ్గయ్యపేట జూలై 22 ప్రజా పాలన ప్రతినిధి:మండ లపరిధిలో వేదాద్రి గ్రామ సచివాలయం నందు జరి గిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నా యకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు పా ల్గొన్నారుఈ సందర్భంగా ప్రసాద్ బాబుమాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి రాష్ట్రంలో అనేక విప్లవాత్మకమైన మార్పు లు తీసుకొస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హత ఉండి సరైన ధ్రువపత్రాలు లే క ఇబ్బందులు పడే వారికి సురక్ష కార్యక్రమం ఎంత గానో ఉపయోగపడుతుందన్నారు.గతంలో ఇదే ధ్రువ పత్రాలు కోసం ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరగ డమే కాకుండా లంచాలు పెట్టే వాళ్ళని నేడు అలాం టివి ఏమీ లేకుండా వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ గుడారు పేరయ్య, ఉపస ర్పంచ్ భోజ్య నాయక్, మాజీ జెడ్పిటిసి చల్లా వైకుంఠ రావు, గ్రామ పార్టీ ఆనంగి శ్రీనివాస్, సచివాలయ కన్వీ నర్లు,గృహసారథులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## మణిపూర్ ఘటన బాధ్యులను కఠినంగా శిక్షించాలి: ఇజ్జిన మల్లి డిమాండ్

జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.: జగ్గంపేట జూలై 22: మణిపూర్ రాష్ట్ర లో అత్యంత కిరాతకంగా హత్య చేసిన బాధ్యులను కఠినంగా శిక్షించాలని జిల్లా మహిళా అధ్యక్షురాలు ఇజ్జిన మల్లి డిమాండ్ చేశారు మణిపూర్ రాష్ట్రంలో వర్గ పోరు మత పోరుగా మార్చి మహిళలను వివస్త్రాలు చేసి పోలీసులు ప్రక్కన ఉండగానే రోడ్లపై నడిపిస్తు అసహ్యంగా ప్రవర్తిన్నా ఎంతోమంది మహిళలను అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటన రెండు నెలలుగా జరిగుతున్నా ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదు 700 చర్చిలు తగలబెట్టేసి దుండగులపై చర్యలు తీసుకోలేదు ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి సంఘటనలు జరగడం వెనుక ముఖ్యమంత్రి పాత్ర ఉండి ఉంటుంది మహిళల కోసం ఎంతో గొప్పలు చెప్పుకునే భారతదేశంలో వేలాది దేవతలను పూజించే దేశంలో మహిళలను ఇంత దారుణంగా హింసించి హతమార్చడం యావత్ భారతదేశం తలదించుకుని సిగ్గుపడేలా మణిపూర్ ఘటన ఉన్నది మణిపూర్ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని ఇంత సంఘటన జరిగిన మౌనంగా ఉన్న సీఎం రాజీనామా చేయాలని ఇజ్జిన మల్లి అన్నారు


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండర్ ప్రకటనల వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండర్ నోటీసు నెం. C/E.221/ELS/ LGD/ RC/365/23-24/12, తేది: 21.07.2023 PUB/0808

ఈ క్రింది పనుల కొరకు క్రింది సంతకందారు అనుభవం గల కాంట్రాక్టర్ల నుండి ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం. 1 టెండర్ నెం. & తేది: C/E/ 221/ELS/LGD/RC/365, తేది: 21.07.2023 పని వివరణ: 2 సంవత్సరముల కాలపరిమితితో 3 ఫేస్ యాక్సిలరీ మోటార్ క్లీనింగ్ మరియు కూల్చివేయుటలో పొరుగుసేవలు. అంచనా విలువ రూ. 30,52,180.73, బిడ్డు సెక్యూరిటీ రూ. 61,100, టెండరు ఫారం ధర రూ. ఏమీలేదు, కాంట్రాక్ట్ కాలపరిమితి: 24 నెలలు, ముగింపు & తెరచు తేది & సమయం: 21.08.2023న 15.00గం॥లు & 21.08.2023న 15.15 గం॥లకు.

ఆఫర్ వ్యవధి: టెండరు తెరిచిన తేది నుండి 63 రోజులు

టెండరు పత్రము దాఖలు: IREPS వెబ్‌సైట్ అనగా www.ireps.gov.in ద్వారా

టెండరు నిబంధనలు/ ఇతర వివరములు మా IREPS వెబ్‌సైట్ అనగా www.ireps.gov.in లో గల టెండరు పత్రములో లభించును.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ELS, లాలాగూడ, సికింద్రాబాద్

టెండర్ నోటీసు నెం. 08/WWS/ RYPS/2023-24, తేది: 21.07.2023 PUB/0810

భారత రాష్ట్రపతి తరపున డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్/RYPS, దక్షిణ మధ్య రైల్వే వ్యాగన్ వర్క్‌షాప్ గుంటుపల్లి-521 241 వారు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండరు నోటీసు నెం. 08/WWS/ RYPS/2023-24, తేది: 21.07.2023

టెండరు నెం. GR/M/200/Bogie/08/ 2023-24

వివరణ: 24 నెలల కాలపరిమితితో బోగి షాప్‌లో CASNUB బోగీలు మరియు వాటి విడి భాగముల క్లీనింగ్, స్ట్రిపింగ్, మరమ్మత్తులు & ఓవర్‌ఆయిలింగ్

పరిమాణం: 1. CASNUB బోగీల క్లీనింగ్ & స్ట్రిపింగ్- పరిమాణము-28080 బోగీలు, 2. CASNUB బోగీల భారీ మరమ్మత్తులు- పరిమాణము-3420 బోగీలు, 3. CASNUB బోగి స్ప్రింగ్ సెట్ల క్లీనింగ్ & డిప్ పెయింటింగ్- పరిమాణము -28080 బోగి సెట్లు.

కాలపరిమితి: 24 నెలలు

టెండరు విలువ: రూ. 3,40,09,792.95 (రూపాయలు మూడు కోట్ల నలభై లక్షల తొమ్మిది వేల ఏడు వందల తొంభై రెండు మరియు పైసలు తొంభై ఐదు మాత్రమే).

డిపాజిట్ చేయవలసిన ధరావత్తు: రూ. 3,20,100/- (రూపాయలు మూడు లక్షల ఇరవై వేల ఒక వంద మాత్రమే)

టెండరు పత్రము ధర: ఉచితము

ఆఫర్ వ్యవధి: తెరిచిన తేది నుండి 60 రోజులు

టెండరు రకము: IRGCC-2022 ద్వారా నియంత్రించిన టెండరు పనులు.

టెండరింగ్ విధానము: బహిరంగ టెండర్ - సింగిల్ ప్యాకెట్.

సంబంధిత స్వభావం గల పని: వర్తించును.

బిడ్డు ముగింపు తేది & సమయం: 16.08.2023న 15.00గం॥లకు

బిడ్డు తెరచు తేది & సమయం: 16.08.2023న 15.15గం॥లకు.

టెండరు పత్రము మరియు సవరణ: మా వెబ్‌సైట్: http://www.ireps.gov.in ను సందర్శించండి.

డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్/ WWS/గుంటుపల్లి

A1127

తదుపరిగా టెండరు షరతులు/ వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్: https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించవలసిందిగా కోరడమైనది.


## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ ర్.డి.ఓ కార్యాలయం ముట్టడి చేసిన (ఎస్ఎఫ్ఐ)




నందిగామ జులై 22 ప్రజా పాలన ప్రతినిధి పట్టణంలో ని విద్యారంగ సమస్యలపై పరిష్కరించాలని ఎస్ఎ ఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిఓ ఆఫీసును ముట్టడిం చారు ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఎఫ్ఐ నాయ కులు మాట్లాడుతూ విద్యార్థులు సమస్యలు పరిష్క రించకపోతే జిల్లా వ్యాప్తంగా శాసన మండలి, శాసన సభ్యులు కార్యాలయలు దగ్గర ఆందోళన చేస్తాం మ ని ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎం.సో మేశ్వ రరావు డిమాండ్ చేశారు నందిగామ డివిజన్ వ్యాప్తం గా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి ఈ సర్వే లో వచ్చిన సమస్యలపై ఈరోజు ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఉ న్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులుకు సదుపాయా లు కల్పించాలి. పెండింగ్ లో ఉన్నా అమ్మఒడి, విద్యా దివేన, వసతి దీవెన బకాయిలు ఇవ్వాలని, మరియు పెండింగ్ లో ఉన్న పాఠ్యపుస్తకాలు, జగనన్న విద్యా కానుక,ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు నాడు – నేడు పనులు వెంటనే పూర్తి చేయాలని కోరా రుయూనివర్సిటీలో జరుగుతున్న తప్పిదాలపై జిల్లా అధికారులు సమగ్రమైన విచారణ జరిపించాలి. ప్ర భుత్వ పాలిటెక్నిక్ , ఐటిఐ, గురుకుల, మోడల్ స్కూ ల్స్, కస్తూరిబా గాంధీ, పాఠశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమే శ్వరరావు, నందిగామ మండల కార్యదర్శి జి.గోపినా యక్, జిల్లా కమిటీ సభ్యురాలు ఎస్.కె.జాహిదా, మం డల కమిటీ నాయకులు కృష్ణ,జగ్గయ్యపేట మండల అధ్యక్షుడు ఎం.రాజు, హుస్సేన్, తదితరులు పాల్గొ న్నారు.

## ఓటర్ల వెరిఫికేషన్ మీద రివ్యూ మీటింగ్



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూలై 22 (ప్రజా పాలన ప్రతినిధి ): నరసరావుపేట పట్టణంలోని ఒకటి నుంచి ఐదు వార్డుల బూత్ ఇంచార్జిలు,క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు,బూత్ కన్వీనర్ లతో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా??చదలవాడ అరవింద బాబు ఓటర్ల వెరిఫికేషన్ పై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ.. కొత్త ఓట్ల చేర్పులు,చనిపోయిన వారి ఓట్ల తొలగింపు,దొంగ ఓట్ల నమోదు అంశం పై అప్రమత్తంగా ఉండాలన్నారు. బూత్ ఇంచార్జిలు,క్లస్టర్ ఇంచార్జిలు,యూనిట్ ఇన్చార్జిలు వాలంటీర్ల పై నిగా పెట్టాలిని వాలంటరీలు,బిఎల్వోలు తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్ల తొలగించి,దొంగ ఓట్ల నమోదు చేస్తే ఫోటోలు,వీడియోల ద్వారా చిత్రీకరించి కలెక్టర్కు ఫిర్యాదు చేయాలన్నారు. బూత్ ఇంచార్జిలు,క్లస్టర్ ఇంచార్జిలు,యూనిట్ ఇన్చార్జిలు,బూత్ కన్వీనర్లు ఎన్నో ఎన్నికలు చూసారని ప్రతి విషయం మీకు క్షుణ్ణంగా తెలుసునని ఓట్ల నమోదు విషయంలో వైసీపీ అవినీతి,అక్రమాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వారి కుటిల రాజకీయాలను తిప్పి కొట్టాలన్నారు. పోల్ మేనేజ్మెంట్ సరిగ్గా చేస్తే తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని ప్రతి ఒక్కరూ వైసీపీ అవినీతి,అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలన్నారు. కష్టపడి పని చేసిన వారిని పార్టీ ఎప్పటికీ మర్చిపోదని తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక మీ కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్,జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కుమ్మేత కోటి రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్,మాజీ కౌన్సిలర్ కొవ్వూరు బాబు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో కాలనీవాసులు ఆత్మగౌరవంతో బతికేలా చేశాం: ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్




నందిగామ జులై 22 ప్రజా పాలన ప్రతినిధి పట్టణంలో ని 17, 18 వ వార్డుల పరిధిలో జగనన్న సురక్ష క్యాం పులో ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడివిఆర్ కాలనీ అ భివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పని చేసిన ఘనత ఎ మ్మె ల్యే మొండితోక జగన్ మో హన్ రావుదన్నారు కాలనీ లో అర్బన్ హెల్త్ ప్రైమరీ సెంటర్ ను ఏర్పాటు చేసిం ది మేమేఅన్నారుడివిఆర్ కాలనీకి సమీపంలోనే100 పడకల ఆసు పత్రిని ఏర్పాటు చేస్తున్నాం.. త్వరలోనే కాలనీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటు జరుగుతుందన్నారు. కాలనీకి స్మశాన వాటిక ఏర్పా టు కు చర్యలు తీసుకుంటున్నామన్నారుకాలనీలో ఇ ళ్ల స్థలాలకు ఇంకా పట్టా లు రాని వారు ఎవరైనా ఉం టే.. జిల్లా కలెక్టర్ ద్వారా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కాలనీవాసులకు పట్టాలు మంజూరు చేస్తామ న్నారుఅ నంతరం ప్రత్యేకంగా కేక్ కట్ చేసి శాసనస భ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుకి జ న్మదిన శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో నం దిగామ మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బం ది, వాలంటీర్లు, ప్ర జలు పాల్గొన్నారు

# సినిమాస్కోప్

## "జైలర్" ఆడియో లాంచ్..

## వెరీ స్పెషల్ గా ఈ ఈవెంట్.!




కోలీవుడ్ తలైవర్ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్ గా దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన సాలిడ్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రం "జైలర్". మరి ఇప్పుడు భారీ హైప్ ని రేపిన ఈ చిత్రంతో తలైవర్ తన రేంజ్ హిట్ ని అందుకోవాలని అయితే ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఇక ఆల్రెడీ వచ్చిన రెండు పాటలు కూడా మంచి హిట్ కాగా ఇప్పుడు మేకర్స్ ఈ సినిమా తాలూకా గ్రాండ్ ఆడియో లాంచ్ ఈవెంట్ పై అయితే సాలిడ్ అప్డేట్ ని ఇప్పుడు అందించారు. మరి ఈ అవైటెడ్ ఈవెంట్ ని అయితే మేకర్స్ ఈ జూలై 28న చెన్నై నెహ్రూ ఇండోర్ స్టేడియం లో అయితే నిర్వహిస్తున్నట్టుగా తెలిపారు. అయితే ఈ ఈవెంట్ పై అందరి కళ్ళు పడ్డాయి. ఎందుకంటే జైలర్ చిత్రాన్ని మేకర్స్ ఓ భారీ మల్టీ స్టారర్ సమాహారంగా తెరకెక్కించారు. మళయాళం నుంచి మోహన్ లాల్, కన్నడ నుంచి శివ రాజ్ కుమార్ లాంటి దిగ్గజ నటులు ఈ చిత్రంలో కీలక పాత్రలు చేయగా ఈ అందరినీ కలిసి ఒకే స్టేజ్ పై చూడొచ్చని మూవీ లవర్స్ అయితే ఎగ్జైట్ అవుతున్నారు.

## అన్ స్టాప్పబుల్ గా "బేబి" వసూళ్ల హవా.!




యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఆనంద్ దేవరకొండ హీరోగా వైష్ణవి చైతన్య హీరోయిన్ గా దర్శకుడు సాయి రాజేష్ తెరకెక్కించిన లేటెస్ట్ లవ్ డ్రామా "బేబి" కోసం అందరికీ తెలిసిందే. మరి మొదటి నుంచి మేకర్స్ పెట్టుకున్న అంచనాలను నిజం చేస్తూ ఈ చిత్రం భారీ హిట్ గా నిలిచి వసూళ్ల పరంగా ఊహించని రన్ ని ఇప్పుడు వరల్డ్ వైడ్ నమోదు చేసింది. ఇక నిన్నటికే 50 కోట్ల గ్రాస్ మార్క్ ని టచ్ చేసిన ఈ చిత్రం లేటెస్ట్ గా అయితే మొత్తం 8 రోజుల్లో ఏకంగా 54 కోట్ల గ్రాస్ ని టచ్ చేసినట్టుగా కన్ఫర్మ్ చేశారు. దీనితో అయితే ట్రేడ్ లో బేబి హవా అన్ స్టాప్పబుల్ గా ఉందని చెప్పి తీరాలి. ఇపుడు అలాగే లాంగ్ రన్ పై కూడా మరిన్ని గట్టి అంచనాలు ఇప్పుడు నెలకొన్నాయి. బహుశా నెక్స్ట్ వీక్ వచ్చే "బ్రో" రిలీజ్ లో కూడా ఈ సినిమా ఇదే రేంజ్ పెర్ఫామెన్స్ ని కనబరిస్తే వండర్ అనే చెప్పుకోవాలి.

# 'గుంటూరు కారం'.. ఇలా అయితే కష్టం సారూ..



ఎప్పుడు సార్? మీరు పూర్తి చేసేది? అసలు పూర్తి చేస్తారా లేదా మధ్యలోనే ఆపేస్తారా? ఆయనేమో అసలు సినిమాను పక్కనపెట్టి పక్క సినిమాలకు పనిచేస్తుంటారు? ఈయనేమో గ్యాప్? దొరకగానే ఫ్యామిలీతో ట్రిప్? అంటూ ఫారెన్? వెళ్లిపోతుంటారు? ఇప్పటికే అర్థమైపోయి ఉంటుంది కదా.. మహేశ్? బాబు-త్రివిక్రమ్? గురించే ఈ చర్చంత. ఈ ఇద్దరు కలిసి అప్పుడెప్పుడో మొదలు పెట్టారు 'గుంటూరు కారం' సినిమాను. అనౌన్స్? చేసినప్పటి నుంచి అన్నీ ఆటంకాలే. కథలో మార్పులు, చిత్రీకరించిన సీక్వెన్స్?లను పక్కనపెట్టేయడం, ఆ తర్వాత పలు సార్లు షూటింగ్ పోస్ట్ పోన్ అవ్వడం, యాక్షన్ కొరియోగ్రాఫర్లను మార్చడం, నటీనటులు సెట్? అవ్వకపోవడం.. ఇలా ఎన్నో కారణాలు. దీంతో షూటింగ్? కు బ్రేక్ దొరికినప్పుడల్లా మహేశ్?.. ఫారిన్ ట్రిఫ్? అంటూ ఫ్యామీలితో కలిసి చెక్కేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్? బ్రేక్ గ్యాప్? లో ఎన్ని సార్లు వెళ్లి వచ్చారో. ఇప్పుడు మళ్లీ ఆయన వెకేషన్? అంటూ లండన్? బయలుదేరిపోయారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలను బయటకొస్తున్నాయి. దీంతో మళ్లీ గుంటూరు కారంకు బ్రేక్ పడినట్టేనా? అని అంతా అంటున్నారు. ఇలా అయితే గుంటూరు కారం సినిమా ఎప్పటికీ పూర్తి చేస్తారు గురూజీ సార్? అంటూ ప్రశ్నిస్తున్నారు. సినిమా అసలు విడుదల చేసే ఉద్దేశం అని అడుగుతున్నారు. వాస్తవానికి ఇప్పుడు మహేశ్ లేకుండా.. త్రివిక్రమ్? ఇతర పాత్రలపై చిత్రీకరణ చేస్తున్నారా? లేదా అనేది క్లారిటీ లేదు. ఇకపోతే ఈ సినిమాలో మొదట హీరోయిన్?గా పూజా హెగ్డేను ఎంచుకున్నారు. సెకండ్ హీరోయిన్‌గా శ్రీలీలను తీసుకున్నారు. అయితే ఇప్పుడు పూజాహెగ్డే తప్పుకుంది. దీంతో రెండో హీరోయిన్‌గా ఉన్న శ్రీలీలను మొదటి హీరోయిన్? గా ఫైనలైజ్ చేశారు. రెండో కథానాయికగా మీనాక్షి చౌదరిని తీసుకున్నారు. మాస్, కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. 'అతడు', 'ఖలేజా' తర్వాత మహేశ్ - త్రివిక్రమ్ కలిసి చేస్తున్న సినిమా కావడంతో దీనిపై అంచనాలు ఉన్నాయి. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్? పై ఎస్.రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. తమన్? సంగీతం అందిస్తున్నారు. ఛాయాగ్రహణం.. పి.ఎస్.వినోద్, కళ... ఎ.ఎస్.ప్రకాశ్ అందిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల చేస్తామని గతంలో మూవీటీమ్? ప్రకటించింది. చూడాలి మరి ఈ సమయానికి మూవీని రిలీజ్ చేస్తారో లేదో..

# జెనిలియాని మనోళ్లు అంత మాట అన్నారా?




దక్షిణాది అభిమానులు హీరోయిన్లను ఎలా ఆదరిస్తారో చెప్పాల్సిన పనిలేదు. రాష్ట్రం..భాషతో సంబంధం లేకుండా తెరపై కనిపిస్తే చాలు గుండెల్లో పెట్టుకుని ఆరాదిస్తారు. హీరోయిన్లకు అవకాశాల రావడం వెనుక ప్రధాన కారణం కేవలం ఫాలోయింగ్ మాత్రమే. అది ఎలా సాద్యమైంది అంటే అభిమానం చూపించడం వల్లే సాధ్యమైంది. తెరపై కనిపించిన ప్రతీ ఒక్కరినీ అదరించడం అన్నది సౌత్ లో ఉన్న ప్రత్యేకత. అందులోనూ తెలుగు రాష్ట్రాల్లో అదే అభిమానం మరింత ఎక్కువగా కనిపిస్తుంది. నటుడు..నటి నచ్చారంటే? తమ బిడ్డల్లాగే ఆదరించేంత అభిమానం తెలుగు రాష్ట్రాల్ని మించి ఎక్కడా కనిపించదు. దినదినాన అభమానం పెరుగుతుందే తప్ప! తగ్గుతుంది అన్న సన్నివేశం ఎక్కడా చోటు చేసుకోలేదు. అందులోనూ జెనిలియాని తెలుగు అభిమానులు ఎంతగా ఆదరించారో తెలిసిందే. బొమ్మరిల్లు ఎంతో మంది హృదయాల్లో ఇల్లు కట్టిన అమ్మడికి ఇక్కడ ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఉంది. జెనిలియా అంతే హైహార్ట్ ఫ్యాన్స్ ఎంతో మంది ఉన్నారు. టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. అలాంటి అభిమానం పై జెనిలియా నీళ్లు జల్లేసింది. దక్షిణాది నటీనటులకు నమ్మకమైన అభిమానులుంటారు. ఎలా చూపిస్తారో .. కానీ నేను తెలుగు..తమిళ..మలయాళ భాషల్లో నటిస్తున్నప్పుడు బాలీవుడ్ నుంచి వచ్చి దక్షిణాది సినిమాలు చేస్తుంది అనేవారు. ఎక్కడో నాపై చిన్న చూపు చూపించినట్లు అనిపించేది. భాషా బేధం చూపించినట్లు నా మనసుకు చాలా సందర్భాల్లో అనిపించింది. అయినా సరే నాకు ఆ భాషల్లో సినిమాలు చేయడం ఇష్టం. ఇప్పటివరకూ ఎన్నో సినిమాలు చేసాను. వాళ్ల నుంచి ఎంతో నేర్చుకున్నాను. ఏ భాషలో సినిమాలు రిలీజ్ అయిన వాటిని భారతీయ చిత్రాలుగానే పరిగణిస్తాను. నాకు మాత్రం ఎలాంటి బేధాభిప్రాయాలు లేవు. అందర్నీ సమానంగా చూడటమే తెలుసంటూ చురకలు వేసింది. మరి జెనీలియాకి సౌత్ అభిమానులు అంతగా ఏ సందర్భంలో నొప్పించారో. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కి వెళ్లిన తర్వాత జెనిలియా కొన్నాళ్లకి నటుడు రితేష్ దేశ్ ముఖ్ ని ప్రేమించి పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు కలరు.

# కళ్యాణ్ రామ్ 'డెవిల్' స్టోరీ ఇదే!



నందమూరి కళ్యాణ్ రామ్ కంటెంట్ పరంగా రూట్ మార్చేసి కొత్త స్టైల్లో వెళ్తోన్న సంగతి తెలిసిందే. ఇన్నోవేటివ్ సినిమాలు చేస్తూ తన ఐడెంటిటీనే మార్చేస్తున్నాడు. ఈ రకమైన జర్నీ కళ్యాన్ రామ్ కెరీర్ ని ఎంతో ముందుకు తీసుకెళ్లింది. ఆయనలో ఇప్పుడు అభిమానులు కొత్త నటుడ్ని చూస్తున్నారు. కొన్ని ప్రయత్నాలు సానుకూలంగా లేకపోయినా! ఐడెంటిటీ మాత్రం ప్రత్యేకంగానే హైలైట్ అవుతుంది. ప్రస్తుతం నవీన్ మేడారం దర్శకత్వంలో 'డెవిల్' అనే యాక్షన్ థ్రిల్లర్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో కళ్యాణ్ రామ్ స్పై పాత్రలో పోషిస్తున్నట్లు ఇప్పటికే లీకైంది. అయితే ఆరోల్ ఎలా ఉంటుంది? సినిమా నేపథ్య ఏంటి? ఎలాంటి కథని ఆధారంగా చేసుకుని తెరకెక్కిస్తున్నారు? వంటి విషయాలు ఇన్నాళ్లు గోప్యంగా ఉన్నాయి. తాజాగా సినిమా స్టోరీ లైన్ లీకైంది. స్వాతంత్ర్యానికి పూర్వం మద్రాస్ ప్రెసిడెన్సీ నేపథ్యంలో సాగే కథ ఇది. అప్పటి గూఢచారి వ్యవస్థ ఎలా ఉండేది. ప్రభుత్వాల పనితీరు ఎలా ఉండేది? వంటి అంశాల్ని ఆధారంగా చేసుకుని సినిమా తెరకెక్కిస్తున్నారుట. ఈ కథ పూర్తిగా వాస్తవాలకు చాలా దగ్గరగా ఉంటుందని..కొన్ని వాస్తవం సఘటనల్ని ఆధారంగా చేసుకుని తయారు చేసిన కథగా సమాచారం. ఇందులో కళ్యాణ్ రామ్ బ్రిటీష్ ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారు. ఓరహస్యాన్ని చేధించే క్రమంలో ఆయన చేసే సాహసాలు..పోరాట ఘట్టాలు ఆసక్తిరేకెత్తించేలా ఉంటాయని యూనిట్ వర్గాలు అంటున్నాయి. సినిమా ప్రారంభం నుంచి ముగింపు వరకూ కథనం పరుగులు పెట్టించేలా ఉంటుందిట. ప్రేక్షకుడ్ని ఆద్యంత మెప్పిస్తూ..సీట్ ఎడ్జ్ లో కూర్చో బెడుతుందని..అంత ఇంటెన్స్ స్టోరీతో సినిమా ఉంటుందని యూనిట్ వర్గాల నుంచి లీకులందుతున్నాయి. స్పై సినిమాల్లో ఇదొక డిఫరెంట్ సినిమా అవుతుందని చెబుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ రామోజీ ఫిలిం సిటీలో ప్రత్యేకంగా నిర్మించిన సెట్ లో చిత్రీకరిస్తున్నారు. కల్యాన్ రామ్ ఇతర తారాగాణంపై కీలకమైనా యాక్షన్ సన్నివేశాలు షూట్ చేస్తున్నారు. ఈనెలఖరు వరకూ వాటినే చిత్రీకరించనున్నారు. ఈ ఫైట్ సీన్ తో షూటింగ్ మొత్తం పూర్తవుతుందని.. గుమ్మడికాయ కొట్టేసి ముగింపు పలికేస్తారని సమాచారం.

# "బ్రో" ట్రైలర్ పై అందరిలో ఆసక్తి.!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అలాగే సాయి ధరమ్ తేజ్ లు హీరోలుగా దర్శకుడు సముద్రఖని తెరకెక్కిస్తున్న సాలిడ్ ఎమోషనల్ అండ్ డివోషనల్ ఎంటర్టైనర్ చిత్రం 'బ్రో ది అవతార్'. మరి టైటిల్ మోషన్ పోస్టర్ నుంచి మంచి బజ్ ని సెట్ చేసుకున్న ఈ చిత్రం ఈ జూలై 28న రిలీజ్ కి రాబోతుండగా ఫైనల్ గా అయితే ఈ సినిమా ట్రైలర్ కి ఇప్పుడు సమయం ఆసన్నం అయ్యింది. ఇక ఈ సాయంత్రం రిలీజ్ కానున్న ఈ ట్రైలర్ పై అయితే మంచి అంచనాలు ఇపుడు ఫాన్స్ లో నెలకొన్నాయి. టీజర్ తర్వాత దర్శకుడు సముద్రఖని పవన్ సహా సాయి తేజ్ లు ఎలా ప్రెజెంట్ చేశారు. ఇంకా ఎలాంటి కొత్త ఎలిమెంట్స్ తో ట్రీట్ ఇస్తారో అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అలాగే సంగీత దర్శకుడు థమన్ స్కోర్ పై కూడా మంచి అంచనాలు ఉన్నాయి. ఇక ఈ చిత్రానికి అయితే త్రివిక్రమ్ మాటలు, స్క్రీన్ ప్లే సహకారం అందించగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు అయితే నిర్మాణం వహించారు.

జై భీమ్
బహుజనులు అంటే ఎవరు?
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్క మైనారిటీ SC,ST,BC,OC కులాల్లో ఉన్న ప్రజలందరు బహుజనులే
ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం సాధించడమే
ఆలోచించండి!
➤2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO ) వారు కులాల జనాభా నిష్పతి
➤BC 41%,SC 20%, ST 9%, OC 30%
➤ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC15.5%,ST 7.5%, OC 50%
ఆలోచించండి!
రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది
50% రిప్రజెంటేషన్
మహిళలకు 50% రిప్రజెంటేషన్ (రిజర్వేషన్స్) కల్పించడమే మా ధ్యేయం
బీసీలను సీఎం చెయ్యాలి
డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ చెప్పిన మాస్టర్ కీ ని సాధించడమే మా నినాదం
అధిక జనాభా ఉన్న BCని CM చేయాలనేది లక్ష్యం
మనం గెలవాలంటే MAM ను ఆచరించాలి
MAM అంటే
M : ఆశయా లకు, నీకు ,మద్దతు ఇచ్చే వాళ్ళని మెంబర్స్ గా చేసుకోవాలి, నిన్ను ఇష్టపడే వాళ్ళని నాయకుడిగా నామినేట్ చేయాలి
A : నిన్ను నీ కమిటీలను కాపాడటానికి అడ్వకేట్స్ కమిటీని పెట్టాలి
M : నిన్ను ప్రపంచానికి పరిచయం చేసి నాయకుడుగా గెలిపించడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మీ చేతిలో ఉండాలి
5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి MLA గా MLC గా ఉండాలని సమర్దిస్తుంది
కుల రహిత సమాజం
డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కోరుకున్న కులరహిత సమాజం కోరకు కులాంతర వివాహం చేసుకున్న వారి పిల్లలకు మరియు కులం వద్దు అనేవారికి సమతా కులం అని నమోదు చేయటానికి మద్ధతు.
శివ భాగ్య రావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.